## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

ANNIVERSARY CELEBRATIONS 3rd ANNIVERSARY

సంపుటి: 03 సంచిక : 51 ఆదివారం, సెప్టెంబరు 22, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2




## బర్కత్‌పుర పీఎఫ్ ఆఫీసుకు కేంద్రమంత్రి



## ఢిల్లీ సీఎం పీఠంపై ఆతిశీ

ఆమెతో ప్రమాణం చేయించిన ఎల్జీ వీకే సక్సేనా..
ఢిల్లీ ముఖ్యమంత్రిగా అతిపిన్న వయస్కురాలు ఆమే
ఢిల్లీకి 3వ మహిళా సీఎం.. దేశంలో 17వ మహిళా సీఎం
ప్రమాణం తర్వాత కేజ్రీవాల్‌కు ఆతిశీ పాదాభివందనం



# స్వశక్తి చీరలతో నేతన్నకు భరోసా

**మహిళా సంఘాల సభ్యులకు సంవత్సరానికి రెండేసి చీరలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం**

**ఏటా 1.3 కోట్ల మేర చీరలకు ఆర్డర్ ఇచ్చే అవకాశం**

**ఇప్పటికే పాఠశాల విద్యార్థుల యూనిఫాంకు ఆర్డర్**

సిరిసిల్ల, సెప్టెంబరు 21 : రాష్ట్రంలోని స్వశక్తి పొదుపు సంఘాల్లో ఉన్న 63 లక్షల మంది మహిళలకు ఏటా రెండు చీరల చొప్పున అందిస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటనతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ఏటా కోటి వరకు బతుకమ్మ చీరలను సిరిసిల్లలోనే ఉత్పత్తి చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పించిన దాని ప్రకారం ఏటా 1.30కోట్ల వరకు చీరలు అవసరమవుతాయన్న అంచనాలున్నాయి. ఈ లెక్కన ఏటా 7-8 కోట్ల మీటర్ల వస్త్రం ఉత్పత్తి చేయాల్సి ఉంటుంది. అక్టోబరు మొదటి వారంలోనే టెస్కో ద్వారా ఆర్డర్లు ఇవ్వడానికి ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఇందుకోసం పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) నిధులను ఖర్చు చేయాలని భావిస్తోంది. చీరల తయారీకి డిజైన్లను ఇవ్వాలని నిఫ్ట్‌తోపాటు మరో రెండు సంస్థల నుంచి డిజైన్లను ఆహ్వానించింది. గతంలో బతుకమ్మ చీరలకు రూ.350కోట్ల వరకు ఖర్చు చేస్తే ఈ సారి అంతకంటే ఎక్కువ మొత్తంలో ఖర్చు చేసే యోచనలో ప్రభుత్వం ఉంది. దీంతో సిరిసిల్ల మరమగ్గాల కార్మికుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. పాతబకాయిలను విడతల వారీగా ప్రభుత్వం విడుదల చేస్తుండడంతో పరిశ్రమకు మంచి రోజులు వస్తున్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ఎనిమిది నెలలుగా ప్రభుత్వ ఆర్డర్లు రాకపోవడంతో పూర్తిస్థాయిలో మగ్గాలు నడవని పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సమస్యను మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ సిరిసిల్ల నేత కేకే మహేందర్‌రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలోనే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రావాల్సిన బతుకమ్మ చీరలు, ఇతర బకాయిలను కొంతమేరకు

(మిగతా 2వ పేజీలో)



## సీఎం బామ్మర్దికి అమృతం!

సీఎం బంధువుకు రూ.1000 కోట్ల పనులు

అమృత్ టెండర్లలో భారీ అవినీతి.. అర్హత లేకున్నా 8,888 కోట్ల పనులు

బీజేపీ-కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయం.. టెండర్లపై విచారణ జరిపించాలి

ఆఫీస్ ఫర్ ప్రాఫిట్ చట్టం కింద సీఎం రేవంత్ పదవి కోల్పోవడం పక్కా

కుంభకోణాలను ఒక్కొక్కటిగా బయటపెడతాం: మాజీ మంత్రి కేటీఆర్

# చరిత్రహీనుల్లా మిగిలిపోయేలా శిక్షిస్తాం

**లడ్డూ అపవిత్రంపై చంద్రబాబు హెచ్చరిక**

**తదుపరి చర్యలపై అందరితోనూ చర్చిస్తున్నాం**

**తిరుమల ప్రక్షాళనతోనే పాపం బయటపడింది**

**బాబాయిని చంపి చెప్పిన అబద్ధాలే చెబుతున్నారు**


**తిరుమల లడ్డూకు వందల ఏళ్ల ప్రాశస్త్యం**

**గత ఐదేళ్లలో దాన్నంతా నాశనం చేశారు**

**లడ్డూలో వాడే నెయ్యికీ రివర్స్ టెండర్లు ఏమిటి?**

**తిరుమల కొండపై అసలు ల్యాబే లేదు..**

**జగన్ వెళ్లి కూర్చుని పరీక్షలు చేశారా?: సీఎం**



అమరావతి, సెప్టెంబరు 21 : "దేశంలోనే అతి పవిత్ర క్షేత్రాల్లో తిరుమల ఒకటి. భక్తుల మనోభావాలు దెబ్బ తినేలా అక్కడ తప్పు చేసినవారు చరిత్ర హీనులుగా మిగిలిపోయేలా శిక్షిస్తాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. శనివారం ఉదయం ఆయన ఇక్కడ తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా కొద్దిసేపు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. లడ్డూ తయారీని అపవిత్రం చేశారన్న విషయం బయటకు వచ్చిన తర్వాత దీనిపై ఏం చేయాలన్నదానిపై అందరితో మాట్లాడుతున్నామని ఆయన చెప్పారు. "ప్రజల మనోభావాలు గౌరవించాలి. అదే సమయంలో శ్రీవారి ఆలయ గౌరవం పెంచాలి. మళ్లీ ఇటువంటి పాపాలు ఎవరూ చేయకుండా చూడాలి. ఇందుకు ఏం చేయాలనేది లోతుగా ఆలోచిస్తున్నాం" అని ఆయన వివరించారు. తిరుమల లడ్డూకు వందల ఏళ్ల ప్రాశస్త్యం ఉందని, దానిని గత పాలకులు నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. "వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రసాదం లడ్డూను కాపీ కొట్టి తయారు చేయాలని అనేకమంది ప్రయత్నం చేశారు. కానీ ఎవరికీ అది సాధ్యపడలేదు. ఆ లడ్డూ తయారీ ఫార్ములా... అందులో వాడే పదార్థాలను కలపడంపై ఆ ఆలయంలో అత్యంత నైపుణ్యం సంపాదించారు. నేను అయోధ్యకు వెళ్లినప్పుడు అక్కడ బిహార్‌కు చెందిన ఒక ధర్మకర్త కలిశారు. అయోధ్యలో తిరుమల తరహా లడ్డూ ప్రసాదాన్ని పెట్టాలని తిరుపతి నుంచి అనుభవం ఉన్నవారిని తీసుకువెళ్లి ప్రయత్నం చేశానని, కానీ ఆ రుచి రాలేదని ఆయన చెప్పారు. గతంలో ఇంట్లో తిరుమల ప్రసాదం ఉంచితే ఇల్లంతా ఘుమఘుమలాడేది. అంత ప్రాశస్త్యం వీళ్ల వల్ల నాశనం అయింది. ఏమిటీ దుర్మార్గం అని మనసు చివుక్కుమంటోంది. ఆవేశం, బాధ కలుగుతున్నాయి. మన ప్రజలు....బాబాయిని కిరాతకంగా చంపినా భరించారు. ఆ రోజే తిరుగుబాటు జరిగి ఉంటే ఇంత దూరం వచ్చేది కాదు. నెయ్యికి రివర్స్ టెండరింగ్ ఏమిటి? కిలో నెయ్యి రూ.320కి ఎలా వస్తుంది? కనీస ఆలోచన అక్కర్లేదా? ఇవి చేయాలని దేముడు చెప్పాడా' అని ప్రశ్నించారు.

### దేముడే నా నోట చెప్పించాడేమో!

పాలనా వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించడానికే లడ్డూ వివాదాన్ని చంద్రబాబు లేవనెత్తారని

(మిగతా 2వ పేజీలో)



## ఏడుకొండలవాడా.. క్షమించు

**గత పాలకుల వికృత పోకడలతో తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రం**

**జంతు అవశేషాలతో మలినమైంది**

**ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్ని నమ్మేవారంతా ప్రాయశ్చిత్తం చేసుకోవాలి**

**నేటినుంచి ప్రాయశ్చిత్త దీక్ష చేపడతా**


**11 రోజుల పాటు దీక్షలోనే ఉంటా**

**తర్వాత తిరుమల శ్రీవారిని దర్శించుకుంటా**

**కల్తీ నెయ్యిపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్**

అమరావతి, సెప్టెంబరు 21 : తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడటంపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. కలియుగ ప్రత్యక్షదైవం బాలాజీకి జరిగిన ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సిందేనని అన్నారు. 'అమృతతుల్యంగా.. పరమ పవిత్రంగా భావించే తిరుమల లడ్డూ ప్రసాదం గత పాలకుల వికృత పోకడల ఫలితంగా అపవిత్రమైంది. జంతు అవశేషాలతో మలినమైంది. విశృంఖల మనస్కులే ఇలాంటి పాపానికి ఒడికట్టగలరు. లడ్డూ ప్రసాదంలో జంతు అవశేషాలు ఉన్నాయని తెలిసిన

(మిగతా 2వ పేజీలో)



## నా వ్యాఖ్యలపై దుష్ప్రచారం

అమెరికాలో చేసిన వ్యాఖ్యలపై రాహుల్ స్పందన



## వాయుసేన చీఫ్‌గా అమర్ ప్రీత్ సింగ్

# సీఎం బామ్మర్దికి అమృతం!




హైదరాబాద్, సెప్టెంబర్ 21 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బావమరిది కంపెనీకి అర్హతలేకపోయినా వేయి కోట్ల పనులను అప్పగించారని బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన అమృత్ టెండర్లలో రూ.8,888 కోట్ల అవినీతి జరిగిందని, కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని విచారణ జరిపించి టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యులకు టెండర్లు దక్కేలా చేసిన రేవంత్‌రెడ్డి.. ఆఫీస్ ఫర్ ప్రాఫిట్ చట్టం, అవినీతి నిరోధక చట్టం ప్రకారం పదవి కొల్పోతారని పేర్కొన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో శాసనమండలి ప్రతిపక్ష నేత ఎస్ మధుసూదనాచారి, మాజీ మంత్రులు మహమూద్ అలీ, వీ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, కాలేరు వెంకటేశ్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్‌తో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. అమృత్ టెండర్లపై కేంద్రం విచారణ చేయకుంటే బీజేపీ-కాంగ్రెస్ కుమ్మక్కు అయినట్టే అనుకోవాల్సి ఉంటుందన్నారు. బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కేంద్ర మంత్రులు సైతం రేవంత్‌రెడ్డిని పొగడటం ఆశ్చర్యానికి గురిచేస్తున్నదని అన్నారు. రేవంత్ తన కుటుంబానికి ఆర్థిక ప్రయోజనం కలిగేలా వ్యవహరిస్తూ అనేక కుంభకోణాలకు పాల్పడుతున్నారని, త్వరలోనే వరుసగా వాటిని బయటపెడతానని చెప్పారు. తెలంగాణలో రేవంత్‌రెడ్డి సకుటుంబ సపరివార అవినీతి కుటుంబ కథా చిత్రం నడుస్తున్నదని కేటీఆర్ ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే భారీ కుంభకోణానికి రేవంత్ పాల్పడ్డారని ధ్వజమెత్తారు. తెలంగాణలోని వివిధ పట్టణాల్లోని మంచినీటి సరఫరా కోసం అమృత్ పథకం కింద టెండర్లు పిలిచారని, సీఎంగా, మున్సిపల్ వ్యవహారాలశాఖ కూడా చూస్తున్న రేవంత్‌రెడ్డి ఈ కుంభకోణం చేశారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి తన బావమరిదికి అమృత్ టెండర్లు ఇస్తే.. ప్రజలకు మాత్రం విషం ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమృత్ టెండర్లలో సీఎం కుటుంబ సభ్యులు భారీ అవినీతికి పాల్పడినట్టు తమ వద్ద ఆధారాలున్నాయని తెలిపారు. దీనిపై కేందమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు లేఖ రాసినట్టు తెలిపారు.

### పేరొకరిది.. పనులు మరొకరికి

సీఎం బావమరిది సూదిని సృజన్‌రెడ్డి కంపెనీ శోధ కన్‌స్ట్రక్షన్స్‌కు అర్హతలు లేకున్నా వేలకోట్ల రూపాయల పనులు కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపించారు. టెండర్లలో పాల్గొనేందుకు అవసరమైన ఆర్థిక వనరులు కానీ, ఆర్థిక పరపతి కానీ, సంపత్తి కానీ దానికి లేవని తెలిపారు. అందుకే సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా జోక్యం చేసుకొని, ఇండియన్ హ్యూమ్ పైప్ (ఐహెచ్‌పీ) అనే కంపెనీని పిలిపించి, బెదిరించి ఆ కంపెనీ పేరుతో టెండర్లను కట్టబెట్టారని ఆరోపించారు. పేరుకే ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ అయినా రేవంత్‌రెడ్డి బావమరిది కోసం ఈ టెండర్లను కట్టబెట్టారని పేర్కొన్నారు. అందులో భాగంగానే జాయింట్ వెంచర్ పేరుతో డ్రామాకి తెరలేపారని ఆరోపించారు. రూ.1137 కోట్ల కాంట్రాక్టు దక్కిందని చెప్తూ ఎన్‌ఎస్‌ఈ, బీఎస్‌ఈకి ఐహెచ్‌పీ లేఖ రాసిందని వివరించారు. 20 శాతం పనిని తాము చేస్తున్నామని, ముఖ్యమంత్రి బావమరిది కంపెనీ మాత్రం 80 శాతం అంటే దాదాపు వెయ్యి కోట్ల పనిచేస్తుందని లేఖలో పేర్కొన్నారని తెలిపారు. కంపెనీని శిఖండి సంస్థగా అడ్డంపెట్టుకుని రేవంత్‌రెడ్డి, సృజన్‌రెడ్డి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని విమర్శించారు. రూ. 2 కోట్ల సృజన్‌రెడ్డి కంపెనీ రూ. 1000 కోట్ల పనులు, పబ్లిక్ లిస్టెడ్ కంపెనీ అయిన ఐహెచ్‌పీ రూ. 200 కోట్ల పనులు చేయడం ఏంటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

### ముఖ్యమంత్రి పదవి పోతది

ఆఫీస్ ఫర్ ప్రాఫిట్ చట్టం, అవినీతి నిరోధక చట్టం 1988 లో సెక్షన్ 7, 11, 13 నిబంధనల ప్రకారం సీఎం రేవంత్‌రెడ్డి విచారణ ఎదురోవాల్సి వస్తుందని, ఆయన సీఎం పదవి కొల్పోతారని కేటీఆర్ తెలిపారు. తన కుటుంబ సభ్యులకు లబ్ధిచేకూరిస్తే, ఆశ్రిత పక్షపాతం చూపిస్తే ఈ చట్టం ప్రకారం శిక్షార్హులని తెలిపారు. గతంలో ఇవే చట్టాల కింద సోనియాగాంధీ 2006లో నేషనల్ అడ్వైజరీ కౌన్సిల్ చైర్‌పర్సన్ పదవిని కోల్పోయారని గుర్తుచేశారు. అక్రమ మైనింగ్ అనుమతుల నేపథ్యంలో కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్ప, ఆదర్శ్ కుంభకోణంలో 2011లో మహారాష్ట్ర అప్పటి ముఖ్యమంత్రి అశోక్ చవాన్ పదవి కోల్పోయారని గుర్తు చేశారు. బావమరిది కండ్లలో సంతోషం కోసం రేవంత్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని పేర్కొన్నారు. తన ఇంట్లో లంకెబిందెలు నింపుకోవడం కోసమే అక్రమ టెండర్లకు తెరలేపారని ఆరోపించారు. అమృత్ టెండర్ల వివరాలను ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు.

### మరిన్ని కుంభకోణాలు

రేవంత్‌రెడ్డి కుంభకోణాలను ఒక్కొక్కటిగా ప్రజల ముందు ఉంచుతానని కేటీఆర్ తెలిపారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం, ఫోర్త్ సిటీ కుంభకోణాలను బయటపెడతానని తెలిపారు. బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి తొలుత దీనిపై మాట్లాడారని, ఆ తర్వాత కేంద్రం నుంచి ఆదేశాలు రావడంతో దీనిపై మాట్లాడడం మానేశారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్-బీజేపీ మధ్య ప్రేమకథ నడుస్తున్నదని ఆరోపించారు. బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్యే రాజాసింగ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రధానమంత్రి ఆర్‌ఆర్ ట్యాక్స్ గురించి మాట్లాడినా, ఇక్కడ మాత్రం చర్యలు ఉండవని పేర్కొన్నారు. బీజేపీ, కేంద్ర ప్రభుత్వం అనుకుంటే రేవంత్‌రెడ్డి పదవి ఉండదని కేటీఆర్ తేల్చి చెప్పారు.

### బీజేపీ- కాంగ్రెస్ కుమ్మక్కు కాకుంటే

కేంద్ర ప్రభుత్వంలో రాష్ట్రానికి చెందిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్ మంత్రులుగా ఉన్నారని, రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలు ఉన్నారని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు కాకుంటే టెండర్ల ప్రక్రియపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో వారు మౌనంగా ఉన్నా, విచారణకు ఆదేశించకున్నా రేవంత్‌రెడ్డికి, వారికి మధ్య పూర్తిస్థాయి అవగాహన ఉన్నట్టుగానే భావించాల్సి ఉంటుందని తెలిపారు.

# స్వశక్తి చీరలతో నేతన్నకు భరోసా

ప్రభుత్వం విడుదల చేసింది. అనంతరం విద్యార్థుల యూనిఫాం ఉత్పత్తి ఆర్డర్లతో మళ్లీ మగ్గం చప్పుళ్లు మొదలయ్యాయి. టెక్స్‌టైల్ పార్కుకు అదనంగా 49.94 లక్షల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్లు ఇవ్వగా.. పూర్తయ్యే దశలో ఉన్నాయి.

### విద్యుత్ సమస్య పరిష్కారమయ్యేనా?

ప్రభుత్వ ఆర్డర్లతో కోలుకుంటున్న సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను విద్యుత్ రాయితీ సమస్య వెంటాడుతూనే ఉంది. 2001లో అప్పటి టీడీపీ ప్రభుత్వం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు 50శాతం విద్యుత్ రాయితీని ప్రకటించింది. అప్పటి నుంచి రాయితీ కొనసాగుతోంది. కేటగిరీ-4 కింద యూనిట్‌కు రూ.4 ఉండగా... ఇందులో ప్రభుత్వం 50 శాతం రాయితీ ఇస్తుంది. 10 హెచ్‌పీ విద్యుత్ వినియోగించుకునే వారికే ఇది వర్తింజేస్తున్నారు. ఆపైన సామర్థ్యంతో కొనసాగే మరమగ్గాల కారా?నాలు యూనిట్‌కు రూ.7.80 చెల్లించాల్సి వస్తోంది. ప్రభుత్వం నుంచి ఈ సమస్యకు పరిష్కారం లభిస్తే ఉపయోగకరంగా ఉంటుందని వస్త్ర పరిశ్రమ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# చరిత్రహీనుల్లా మిగిలిపోయేలా శిక్షిస్తాం

జగన్ చేసిన ఆరోపణను ఆయన తిరస్కరించారు. "ఇందులో దృష్టి మళ్లించడం ఏముంది? మా ప్రభుత్వం రాగానే తిరుమలకు ఈవోగా శ్యామలరావును వేశాం. తిరుమలను ప్రక్షాళన చేయాలని చెప్పాం. ఆయన నాకు ప్రతి రోజూ ఏం చేస్తున్నారో చెప్పరు. మేం ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా అన్నీ సరిచేసుకొంటూ వెళ్లారు. నాణ్యతను పరీక్షించి కొన్ని కంపెనీలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు. నిపుణుల కమిటీ వేసి వారి సలహాలు తీసుకొన్నారు. మంచి నెయ్యి కోసం మళ్లీ టెండర్లు పిలిచి నందినీ నెయ్యిని ఎంపిక చేశారు. ప్రక్షాళన చేశారు. కానీ అవన్నీ బయటకు చెప్పలేదు. ఆ రోజు ఎన్డీయే సమావేశంలో అనుకోకుండా ఈ విషయాలు నా నోటి నుంచి వచ్చాయి. దేముడే చెప్పించాడేమో' అని చంద్రబాబు అన్నారు. జగన్ హయాంలో జరిగిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావని వ్యాఖ్యానించారు. "రామతీర్థంలో రాముడి తల తీస్తే పట్టించుకొన్న దిక్కు లేదు. తిరుమలను అపవిత్రం చేస్తున్నారని ఎంతోకాలంగా భక్తులు అంటున్నా పట్టించుకోలేదు. ఇప్పుడవన్నీ బయటకు వచ్చినా పశ్చాత్తాపం లేదు. ఎదురు దాడితో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే మాఫియా డాన్ ఎస్కోబార్‌తో పోల్చాను" అని అన్నారు.

### జగన్ ఇంటి దగ్గర తిరుమల సెట్టింగా?

నెయ్యి నాణ్యతను ప్రతి రోజూ మూడుసార్లు పరీక్ష చేస్తున్నారన్న జగన్ వాదనను చంద్రబాబు ఎద్దేవా చేశారు. "తిరుమలలో అసలు ల్యాబ్ లేదు. మరి పరీక్షలు ఎలా చేస్తారు? జగన్ వెళ్లి చేశాడా? వైవీ సుబ్బారెడ్డి వందసార్లు మాల వేసుకొన్నారట! బ్రహ్మోత్సవాల సంప్రదాయాలు ఆయన ఏనాడైనా పాటించారా? జగన్ ఇంటి దగ్గర తిరుమల సెట్టింగ్ వేయించడం ఏం పద్ధతి? ప్రతి ఆలయానికి కొన్ని సంప్రదాయాలు ఉంటాయి. కేరళలో గురువాయూర్ ఆలయం లోపలికి వెళ్లాలంటే చొక్కా తీసి వెళ్లాలి. అది అక్కడ పద్ధతి. తిరుమలలో స్వామివారిని అన్య మతస్థులు దర్శించుకోవాలంటే డిక్లరేషన్ ఇచ్చి వెళ్లాలి. దానిని పాటించారా? ఆలయ సంప్రదాయాలను గౌరవించే బాధ్యత వీరికి లేదా? మనోభావాలను పట్టించుకోరా? గతంలో అనేక మంది పాలకులు వచ్చినా ఎవరూ స్వామివారి విషయంలో లాలూచీ పడలేదు. వీళ్లు వచ్చి విచ్చలవిడిగా చేశారు. పవిత్ర క్షేత్రం విషయంలో ఒళ్లు దగ్గర పెట్టుకొని వ్యవహరించాలన్న జ్ఞానం లేకుండా వ్యవహరించారు" అని ఆయన అన్నారు. తిరుమలలో సంప్రోక్షణ ఎలా చేయాలన్నదానిపై జీయర్లు, కంచి పీఠాధిపతులు, సనాతన ధర్మ నిపుణులు అందరితో మాట్లాడి నిర్ణయం తీసుకొంటామని ఆయన తెలిపారు. వరద బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన సాయం అందుతున్న తీరుపై శనివారం మరోసారి సమీక్ష చేస్తున్నామని, త్వరగా అందడానికి చర్యలు తీసుకొంటామని చంద్రబాబు తెలిపారు.

# ఏడుకొండలవాడా.. క్షమించు

క్షణం నుంచి నా మనసు కలత చెందింది. అపరాధ భావానికి గురైంది. ప్రజా క్షేమాన్ని కాంక్షించి పోరాటంలో ఉన్న నా దృష్టికి ఈ అంశం రాకపోవడం బాధించింది. బాలాజీకి జరిగిన ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్ని నమ్మే ప్రతిఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సిందే. అందులో భాగంగా నేను 'ప్రాయశ్చిత్త దీక్ష' చేయాలని సంకల్పించాను. ఈ నెల 22వ తేదీ ఉదయం గుంటూరు జిల్లా నంబూరులోని శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి ఆలయంలో దీక్ష చేపడతా. 11 రోజుల పాటు దీక్ష కొనసాగించిన అనంతరం తిరుమల శ్రీవారిని దర్శించుకుంటా. దేవదేవా... నీ పట్ల గత పాలకులు చేసిన పాపాలను ప్రక్షాళన చేసే శక్తిని ఇవ్వమని వేడుకుంటా భగవంతుడిపై విశ్వాసం, పాప భీతి లేనివారే ఇలాంటి అకృత్యాలకు ఒడిగడతారు. నా బాధేమిటంటే టీటీడీ బోర్డు సభ్యులు, ఉద్యోగులు సైతం అక్కడి తప్పిదాలను కనిపెట్టలేకపోడం. కనిపెట్టినా నోరు మెదపకపోవడం. నాటి రాక్షస పాలకులకు భయపడి మిన్నకుండిపోయారా అనిపిస్తోంది. ధర్మాన్ని పునరుద్ధరించే దిశగా అడుగులు వేసే తరుణం ఆసన్నమైంది. ధర్మో రక్షతి రక్షితః' అంటూ పవన్ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

# ఢిల్లీ సీఎం పీఠంపై ఆతిశీ

### ఆమెతో ప్రమాణం చేయించిన ఎల్జీ వీకే సక్సేనా..
### ఢిల్లీ ముఖ్యమంత్రిగా అతిపిన్న వయస్కురాలు ఆమే
### ఢిల్లీకి 3వ మహిళా సీఎం.. దేశంలో 17వ మహిళా సీఎం
### ప్రమాణం తర్వాత కేజ్రీవాల్‌కు ఆతిశీ పాదాభివందనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21 : ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠంపై ఆతిశీ ఆసీనులయ్యారు. శనివారం, ఇక్కడ రాజ్‌నివాసలో జరిగిన కార్యక్రమంలో ఎల్జీ వినయ్‌కుమార్ సక్సేనా అతిశీతో ప్రమాణం చేయించారు. ఆమెతో పాటు క్యాబినెట్ మంత్రులుగా సౌరభ్ భరద్వాజ్, గోపాల్ రాయ్, కైలాశ్ గెహ్లాత్, ఇమ్రాన్ హుస్సేన్, ముకేశ్ అహ్లావత్ ప్రమాణం చేశారు. మాజీ సీఎం, ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, ఆప్ నేతల కుటుంబసభ్యులు ఆతిశీ ప్రమాణస్వీకారానికి హాజరయ్యారు. కార్యక్రమ అనంతరం కేజ్రీవాల్‌కు ఆతిశీ పాదాభివందనం చేశారు. ఆతిశీ సీఎంగా ప్రమాణం చేయడంతో ఢిల్లీలో వరుసగా నాలుగోసారి ఆప్ ప్రభుత్వం ఏర్పడినట్లయింది. మంత్రులకు శాఖలను కూడా ఆతిశీ కేటాయించారు. ఆమె తన వద్ద 13 శాఖలను అట్టిపెట్టుకున్నారు. రెవెన్యూ, ఆర్థికం, విద్య తదితర ముఖ్యమైన శాఖలు ఆమె పరిధిలోనే ఉన్నాయి. సౌరభ్ భరద్వాజ్‌కు 8 శాఖలు, గోపాల్ రాయ్‌కు 3 శాఖలు, కైలాశ్ గెహ్లాత్‌కు 5శాఖలు, ఇమ్రాన్ హుస్సేన్‌కు 2 శాఖలు, ముఖేశ్ అహ్లావత్‌కు 5 శాఖలను ఆమె కేటాయించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నందున ఆమె కొద్దికాలమే సీఎం పదవిలో ఉంటారు. ఢిల్లీ సీఎం పదవి



చేపట్టిన ఎనిమిదో వ్యక్తి ఆతిశీ. ఆమె వయసు 42 ఏళ్లు. ఢిల్లీ సీఎం పీఠాన్ని అధిష్టించిన అతి పిన్న వయస్కురాలిగా ఆమె చరిత్ర సృష్టించారు. దేశంలో 17వ మహిళా ముఖ్యమంత్రిగా, ఢిల్లీకి మూడో మహిళా సీఎంగా రికార్డుల్లోకి ఎక్కారు.

### కేజ్రీవాల్ ఢిల్లీ ముఖచిత్రాన్ని మార్చారు

గత పదేళ్లలో ఢిల్లీ ముఖచిత్రాన్ని మార్చిన ఘనత మాజీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్‌ది అని ముఖ్యమంత్రి ఆతిశీ వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరి బాధను కేజ్రీవాల్ అర్థం చేసుకున్నారని, ప్రజలకు ఉచిత వైద్యం అందించడం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల జీవితాలను మెరుగుపర్చడానికి కేజ్రీవాల్ కృషి చేశారని పేర్కొన్నారు. సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ఆమె మీడియా సమావేశాన్ని నిర్వహించారు. సీఎంగా అవకాశమిచ్చినందుకు కేజ్రీవాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా బీజేపీ చేస్తున్న కుట్రలను సఫలం కానివ్వబోమని తెలిపారు. సీఎం పదవిలో కొనసాగకుండా ఆ పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేయడం తనను బాధిస్తోందని తెలిపారు. వచ్చే ఏడాది ప్రారంభంలో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కేజ్రీవాల్‌ను సీఎంగా గెలిపించాలని ఢిల్లీ ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. బీజేపీ గెలిస్తే కుట్ర చేసి ఉచిత విద్యుత్తును నిలిపివేస్తుందని హెచ్చరించారు.

# నా వ్యాఖ్యలపై దుష్ప్రచారం

### అమెరికాలో చేసిన వ్యాఖ్యలపై రాహుల్ స్పందన

న్యూఢిల్లీ/జమ్ము-బెంగళూరు, సెప్టెంబరు 21: అమెరికా పర్యటనలో సిక్కులను ఉద్దేశించిన చేసిన వ్యాఖ్యలపై వస్తున్న విమర్శలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. అమెరికాలో తాను చేసిన వ్యాఖ్యలపై అధికార బీజేపీ అబద్ధాలు ప్రచారం చేస్తుందని, తన నోరు మూయించాలని అనుకుంటోందని శనివారం ఎక్స్ పోస్టులో ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ప్రతి సిక్కు, ప్రతి భారతీయుడూ.. నిర్భయంగా తన మతాన్ని ఆచరించే దేశం భారత్ కాకూడదా? నిజం వైపు నిలబడ లేని బీజేపీ.. నా నోరు మూయించాలని అనుకుంటోంది. అమెరికాలో నేను చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ అబద్ధాలు ప్రచారం చేస్తోంది. దేశ, విదేశాల్లోని సిక్కు సోదరసోదరీమణులను నేను ఒక్కటే అడగాలనుకుంటున్నా. నేను చేసిన వ్యాఖ్యల్లో ఏమైనా తప్పు ఉందా?' అని రాహుల్ గాంధీ తన పోస్టులో అడిగారు. మరోవైపు, రాహుల్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని పలు సిక్కు సంఘాలు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. కాగా, రాహుల్‌గాంధీపై కర్ణాటక బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో బెంగళూరు హైగ్రౌండ్స్ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. విదేశాలలో భారత్ పరువును మంటగలిపేలా రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని, ప్రధాని మోదీ పట్ల అనుచితమైన వ్యాఖ్యలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదే అంశంపై బీజాపూర్, బెళగావి, బాగల్కోటెలలోనూ రాహుల్ గాంధీపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.



# లోకాయుక్త ఎదుట యడియూరప్ప హాజరు

బెంగళూరు, సెప్టెంబరు 21 : డీ నోటిఫికేషన్ వివాదంలో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప శనివారం లోకాయుక్త ఎదుట విచారణకు హాజరయ్యారు. సుమారు రెండు గంటలపాటు లోకాయుక్త ఆయనను విచారించింది. కేంద్రమంత్రి కుమారస్వామి, యడియూరప్ప డీ నోటిఫికేషన్ వివాదంలో నిందితులుగా ఉన్నారు. ఎ-1 నిందితుడు యడియూరప్పకు లోకాయుక్త సమన్లు జారీ చేయడంతో ఆయన విచారణకు వెళ్లారు. బెంగళూరు గంగానగర్‌లో ఎకరం భూమిని మృతి చెందినవారి పేరిట అక్రమంగా డీ నోటిఫై చేసినట్లు కేసు నమోదైంది. 2007లో ముఖ్యమత్రిగా కుమారస్వామి ఉన్న సమయంలో డీ నోటిఫికేషన్‌కు ప్రయత్నాలు జరిగాయి. ఆ తరువాత 2010లో యడియూరప్ప సీఎం అయ్యాక ఈ ప్రక్రియను ముగించారు. ఇదే వివాదంలో కేంద్రమంత్రి కుమారస్వామి పేరు ఉన్నా, ఆయనకు ఎటువంటి నోటీసులు అందలేదని సమాచారం.

# బర్కత్‌పుర పీఎఫ్ ఆఫీసుకు కేంద్ర మంత్రి

బర్కత్‌పుర/రవీంద్రభారతి, సెప్టెంబరు 21 : హైదరాబాద్‌లోని బర్కత్‌పురలో ఉన్న పీఎఫ్ కార్యాలయాన్ని కేంద్ర కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ శనివారం సందర్శించారు. అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈపీఎఫ్ తెలంగాణ జోన్‌లో ఏటా రూ.7,797కోట్ల చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు. యువ ఉద్యోగుల కోసం కేంద్రప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్(ఈఎల్ఐ) పథకాన్ని ప్రకటించిందని గుర్తు చేశారు. ఈ పథకం కింద.. మొదటిసారి ఉద్యోగంలో చేరే యువతీయువకులకు ఒక నెల వేతనాన్ని ప్రభుత్వం సబ్సి డీ రూపంలో అందిస్తుందన్నారు. కాగా, రిటైర్డ్ పెన్షనర్లకు నగదు రహిత వైద్యం అందించాలని భవిష్యనిధి పెన్షనర్ల వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ అధ్యక్షుడు నాగేందర్ తదితరులు ఈ సందర్భంగా కేంద్రమంత్రిని కోరారు.

# ఏడు హైకోర్టులకు సీజేల నియామకం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: దేశంలోని ఏడు హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తులను నియమిస్తూ శనివారం కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. జులై 11న చేసిన సిఫార్సుల్లో కొన్నింటిని సవరిస్తూ మంగళవారం సుప్రీంకోర్టు కొలీజియం నిర్ణయం తీసుకోవడంతో ఈ నియామకాలు జరిగాయి. ఇవికాకుండా హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎస.రామచంద్ర రావును ఝూర?ండ్ హైకోర్టుకు బదిలీ చేసింది. జస్టిస్ రావును ఝూర?ండ్ హైకోర్టు సీజేగా నియమించాలని కొలీజియం సిఫార్సు చేసినా కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలోనే ఆయన బదిలీ జరిగింది. ఢిల్లీ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మన్మోహన్ అదే హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఢిల్లీ హైకోర్టు జడ్జి జస్టిస్ రాజీవ్ షక్దర్ హిమాచల్ హైకోర్టు చీఫ్ జస్టిసగా పదోన్నతి పొందారు. ఇదే హైకోర్టుకు చెందిన జస్టిస్ సురేష్ కుమార్ కైత్ మధ్యప్రదేశ్ హైకోర్టు సీజేగా నియమితులయ్యారు. బాంబే హైకోర్టు జడ్జి జస్టిస్ నితిన్ మధుకర్ జమ్‌దార్ కేరళ హైకోర్టు సీజేగా బాధ్యతలు చేపట్టనున్నారు. బాంబే హైకోర్టుకే చెందిన జస్టిస్ కె.ఆర్.శ్రీరాం మద్రాసు హైకోర్టు సీజేగా పదోన్నతి పొందారు. కలకత్తా హైకోర్టు జడ్జి జస్టిస్ ఇంద్ర ప్రసన్న మేఘాలయ హైకోర్టు సీజేగా నియమితులయ్యారు. జమ్మూ-కశ్మీర్-లద్దాఖ్ హైకోర్టు జడ్జి జస్టిస్ తాషి రబస్టాన్ అదే హైకోర్టులో సీజేగా విధులు నిర్వర్తించనున్నారు. ఆయన లద్దాఖ్ ప్రాంతానికి చెందిన తొలి ప్రధాన న్యాయమూర్తి కానుండడం విశేషం.

# వాయుసేన చీఫ్‌గా అమర్ ప్రీత్ సింగ్



న్యూఢిల్లీ: వాయుసేనలో అపార అనుభవం, వ్యూహకర్తగా గుర్తింపు అందుకున్న ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్‌సింగ్ భారత్ వాయుసేన తదుపరి చీఫ్‌గా నియమితులయ్యారు. వాయుసేన ప్రస్తుత అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి ఈ నెల 30న పదవీ విరమణ చేయబోతున్నారు. ఈ మేరకు శనివారం రక్షణశాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. అమర్ ప్రీత్ సింగ్ ప్రస్తుతం 'ఇండియన్ ఎయిర్‌ఫోర్స్' వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా ఉన్నారు. 1964 అక్టోబర్ 27న జన్మించిన ఆయన భారత వాయుసేనలో యుద్ధ విమానాల పైలట్‌గా 1984లో కెరీర్ ఆరంభించారు. గత 40ఏండ్లుగా వివిధ హోదాల్లో పని చేస్తున్నారు.




# స్వచ్ఛత కళాశాల విద్యార్థులతో మానవహారం

## - స్వచ్ఛత అవగాహన ర్యాలీ

జన సముద్రం జిల్లా ప్రతినిధి:భువనగిరి పట్టణంలోని స్థానిక గాంధీ పార్కు నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు చైర్ పర్సన్ శ్రీ పోతంశెట్టి వెంకటేశ్వర్లు , మున్సిపల్ కమిషనర్ శ్రీ పి. రామాంజుల రెడ్డి కార్యక్రమములో పాల్గొని పట్టణ ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద టైమ్స్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, మహిళలు పురపాలక అధికారులు, సిబ్బందితో మానవ హారం చేసి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో సభ్యులు, కళాశాల ఉపాధ్యాయులు, అధికారులు, మహిళలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# జన్నారం మండలంలో హైడ్రా ప్రవేశపెట్టి అక్రమ కట్టడాలను వెంటనే కూల్చివేయాలి

## జన్నారం మండల చెరువుల ప్రభుత్వ భూముల పరిరక్షణ కమిటీ

(ఖానాపూర్ నియోజకవర్గం) జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 21

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో హైడ్రా ప్రవేశపెట్టి ప్రభుత్వ భూములు చెరువు కబ్జా భూములలో అక్రమ కట్టడాలను గుర్తించి వెంటనే కూల్చివేయాలని జన్నారం మండల చెరువుల ప్రభుత్వ భూముల పరిరక్షణ కమిటీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూముల కోసం చెరువుల భూముల కోసం ఏర్పర్చిన హైడ్రా పట్టణాల వరకే మున్సిపాలిటీల వరకే పరిమితం కాకుండా గ్రామాలలో ప్రవేశపెట్టి కబ్జాకు గురవుతున్న చెరువులను ప్రభుత్వ భూములను కాపాడాలని చెరువుల ప్రభుత్వ భూముల పరిరక్షణ కమిటీ డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ విజయ ధర్మ కనికరపు ప్రభంజన్ మామిడి విజయ్ శనిగారపు మహేష్ దాసరి తిరుపతి కోడి శ్రుజన్ ఎంబడి సత్యం ఏం డి ఇజవోద్దీన్



# తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డ దుండగులు

జనసముద్రం న్యూస్ గాంధారి

గాంధారి మండల కేంద్రంలో కమ్మరి గల్లీలో కుమ్మరి రంజిత్ అనే అనే వ్యక్తి తన కుటుంబంతో సహా ఇంటికి తాళం వేసి గురు వారం సాయంత్రం వేములవాడ దర్శనానికి వెళ్లి తిరిగి శుక్రవారం సాయంత్రం 08.00 గంటల సమయానికి వచ్చేసరికి ఇంటి తలుపు తాళం పగలగొట్టి ఇంట్లో వాళ్ళ బీరువ పగలగొట్టి బీరువాలో గల , బంగారు వంకు, బంగారు గుండ్లు, బంగారు నక్లెస్, దాదాపు మొత్తం 7 తులాలు మరియు నగదు పోయినది. కుమ్మరి రంజిత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి క్లూస్ టీం పిలిపించే ఆధారాలు సేకరించనైనది. సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్ నేరస్థలాన్ని పరిశీలించడమైనది. ఎవరైనా ఇంటికి తాళాలు వేసి వెళ్లినచో గాంధారి పోలీసులకు సమాచారం ఇవ్వగలరు. అలాగే గల్లీలకు కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చినచో త్వరగా సమాచారం ఇవ్వగలరు గాంధారి ఎస్సై ఆంజనేయులు కోరారు




## బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కొండా లక్ష్మణ్ బాపూజీ తపించారు:

# చిన్నంబావి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్

జనసముద్రం చిన్నంబావి/ సెప్టెంబర్21

తొలి, మలి దశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ గుర్తు చేసుకున్నారు. 1969లో తన మంత్రి పదవిని సైతం వదులుకున్న త్యాగధనుడని కొనియాడారు. నైజాం వ్యతిరేక పోరులో ఓ వైపు పాల్గొంటూనే... మరో వైపు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వందేమాతరం, క్విట్ ఇండియా ఉద్యమాల్లోనూ బాపూజీ భాగస్వామి అయ్యారని తెలిపారు. ఎమ్మెల్యేగా, డిప్యూటీ స్పీకర్ గా, మంత్రిగా వివిధ హోదాల్లో ప్రజలకు సేవ చేయడంతోపాటు నిరంతరం బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి ఆయన తపించారని చంద్రశేఖర్ తెలిపారు.

# శ్రీ వాగ్దేవి శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాలల ఫ్రెషర్స్ డే ఘనంగా వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా జన సముద్రం జిల్లా ప్రతినిధి:-భువనగిరి పట్టణంలో స్థానిక వై.ఎస్.ఆర్ గార్డెన్స్ లోని ఫంక్షన్ హాల్ నందు శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల మరియు శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల స్వాగత వేడుకలను నిర్వహించారు. శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల మరియు శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలలో పాల్గొన్న చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ కార్యక్రమంలో ముందుగా శ్రీ వాగ్దేవి, శ్రీ సాయి కృప మరియు వాత్సల్య విద్యా సంస్థల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ తోపాటు కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ వ్యవస్థాపకులు అయినటువంటి కృషి ఐటిఐ శ్రీ వాగ్దేవి శ్రీ సాయి కృప వాత్సల్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయ దరిపల్లి అనంత రాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే కష్టపడే తత్వం ఉండాలని అది మిమ్మల్ని విజయం వైపు నడిపిస్తుందని అన్నారు.తదనంతరం కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి స్థాయిలో ఉండాలనే సంకల్పంతో ఉన్నతమైన విద్య అందిస్తున్నామన్నారు. ఇంటర్ స్థాయిలో శ్రీ వాగ్దేవి కళాశాలను ఎంచుకోవాలని, డిగ్రీ స్థాయిలో శ్రీ సాయి కృప డిగ్రీ కళాశాలను, పీజీ స్థాయిలో శ్రీ సాయి కృప పిజి కళాశాలను ఎంచుకోవాలని అన్నారు. తద్వారా నైపుణ్యం కలిగిన అధ్యాపకులు నీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, విద్యతోపాటు సాంకేతిక విలువలను అందజేయటం మా కళాశాలల సొంతమని అన్నారు.శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కొలను శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్ విద్యలో శ్రీ వాగ్దేవికి ఎవరు సాటి రారని ఫలితాలు సాధించడంలో శ్రీ



వాగ్దేవి ముందంజలో ఉంటుందని అన్నారు.శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ మొహమ్మద్ యాకుబ్ బాబా మాట్లాడుతూ ఉన్నత విలువను కలిగిన మా అధ్యాపక బృందం విద్యార్థులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ, వారి యొక్క విద్యాభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం మహేందర్, వీరయ్య, నరేందర్ రెడ్డి, శ్రీకాంత్, అనూష, రామాంజనేయులు, రామకృష్ణ,దీపిక, హారిక, రాజు,మోయిన్, మాధవి,రమేష్, శ్యామ్ , నాగమల్లెష్ నాన్ టీచింగ్ స్టాఫ్ సుమలత, అనిత,అంజలి తోపాటు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలలో వైష్ణవి భరతనాట్య%శీ% ప్రదర్శన అందరిని ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ట్రెడిషనల్ డే సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన క్యాట్ వాక్ ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నది..

# లింగంపేట్ నాగన్న మెట్ల బావి పునరుద్ధరణ పనులు ప్రారంభం

## పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా ఎమ్మెల్యే మదన్ మోహన్



జన సముద్రం న్యూస్ లింగంపేట్ సెప్టెంబర్ 21 ఎల్లారెడ్డి నియోజకవర్గంలింగంపేట్ మండల కేంద్రంలో గల ప్రసిద్ధి ప్రాముఖ్యత చెందిన నాగన్న మెట్ల బావి పునరుద్ధరణ పనులు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మరియు ఎస్పీ సింధు శర్మ తో కలిసి ప్రారంభించారు. లింగంపేట మెట్ల బావి పునరుద్ధరణ పనులు కొరకు ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ నుండి నిధులు కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగ్ లు అందించారు, అధికారులకు ప్రతినిధులకు శాలువ కప్పి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ ప్రాచీన కట్టడాలకు పరంపర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూర్వ వైభవం తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు. ప్రాచీన కట్టడాలు పునరుద్ధరణ చేయడంవల్ల భావితరాలకు పూర్వకాలం చరిత్ర తెలిసే వీలు కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా చేపట్టిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్పీ, సబ్ కలెక్టర్



కిరణ్.ఈ, ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్, జిల్లా అధికారులు, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ప్రతినిధులు, ఫౌండేషన్ ప్రతినిధులు కల్పన రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అసంబద్ధమైన టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులు ఉపసంహరించాలి

## టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 21

మహబూబాబాద్ జిల్లా టౌన్ పరిధిలోఐదు తరగతుల్లో 60 మంది పిల్లలతో 18 సబ్జెక్టులకు ఇద్దరే టీచర్లా -కాలం చెల్లిన రేషనలైజేషన్ నిబంధనలు సవరించాలి. పేదల బడుల మూసివేతకు నడుం కట్టిన ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువగా ఉన్న చోట టీచర్లు తక్కువగా, టీచర్లు ఎక్కువగా ఉన్న చోట పిల్లలు తక్కువగా ఉన్నారని దీనిని సర్దుబాటు చేయాలనే పేరుతో విద్యాశాఖ జిల్లా కలెక్టర్లకు ఇచ్చిన ఆదేశాలు అసంబద్ధంగా ఉన్నాయని, ఉన్న విద్యార్థులు కూడా వెళ్లిపోయేలా చేసి బడుల మూసివేతకు దోహదం చేసేలా ఉన్న ఆ ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం డిమాండ్ చేశారుటీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో అత్యవసరంగా నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో శ్రీశైలం మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో 11 మంది పిల్లలున్న చోట ఇద్దరు ఉపాధ్యాయులు, 60 మంది ఉన్న చోట కూడా ఇద్దరే ఉపాధ్యాయులను ఉంచాలని ఆదేశించడం ఎంత అసంబద్ధంగా ఉందో విద్యా శాఖ అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు. ఐదు తరగతులకు పద్దెనిమిది సబ్జెక్టులను ఇద్దరు ఉపాధ్యాయులు ఏ విధంగా బోధిస్తారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులను పూర్తిగా దూరం చేసేలా ఈ నిబంధనలు ఉన్నాయని అన్నారు. ఇటీవల జరిగిన బదిలీల్లో 40 మంది పిల్లలు దాటితే ముగ్గురు టీచర్లను ఇచ్చి ఇప్పుడు తీయడం ఎందుకో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఎనిమిదేళ్ల క్రితం రూపొందించిన కాలం చెల్లిన నిబంధనలనే ఇప్పటికీ అమలు




చేయజూడడం సరికాదని అన్నారు. ఈ నిబంధనలు యధావిధిగా అమలు చేస్తే ఉన్నత పాఠశాలల్లోనూ ఉపాధ్యాయులపై మోయలేని భారం పడుతుందని, ఇది విద్యా ప్రమాణాలపై, ఫలితాలపై ప్రభావం చూపుతుందని అన్నారు. అసంబద్ధంగా ఉన్న సర్దుబాటు ఉత్తర్వులను సవరించాలని డిమాండ్ చేశారు. మూసివేసిన బడులను తెరిపిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి ఉన్న బడులను మూసివేసే విధానాలను అమలు చేస్తున్నారని, చెప్తున్న మాటలకు చేస్తున్న పనులకు పొంతన ఉండాలని ఉపాధ్యాయులు భావిస్తున్నారని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో యాకయ్య, శ్రీనివాస్, పద్మావతి, మధుసూదన్, ప్రవీణ్, రాజు పాల్గొన్నారు.

# అవగాహన సదస్సుకు తరలి రండి



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన గీత కార్మికులు రేపు అనగా ఆదివారం 22/9/24 రోజున బెల్లంపల్లి మండలంలోని తాళ్ల గురజాల గ్రామంలో నిర్వహించే గౌడ కంఠం రక్షణ కవచంపై ఆబ్కారి శాఖ నిర్వహించే అవగాహన కార్యక్రమానికి ఉదయం 9.00 గంటల నుండి ప్రారంభం అవుతున్నందున తాండూరు, భీమిని,కన్నెపల్లి, కాసిపేట మండలాల సోసైటిలో మెంబర్ షిప్ ఉన్న గీత కార్మికులు పాల్గొనాలని మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి మొండి గౌడ్ ఒక ప్రకటన లో తెలిపారు.



# అందరూ 108 వాహనాన్ని వినియోగించుకోవాలి

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్.21

మహబూబాబాద్ మండలం మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న, జంగిల్ గౌండ కొత్తూరు సబ్ సెంటర్లో , కేసియా తండా లో బానోతు నరేష్ 32 సంవత్సరాల వ్యక్తికి డెంగ్యూ పాజిటివ్ రావటంతో, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి తండాలోని వారి ఇంటిని సందర్శించి ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను పరిశీలించి, అలాగే తండాలోని 34 ఇండ్లను సర్వే చేపించి, 162 పాపులేషన్ లో నలుగురు జ్వరంతో ఉండటంతో వారికి మలేరియా మరియు డెంగ్యూ ఆర్డిటి కిట్లతో రక్తపరీక్ష చేయగా నెగిటివ్ రిపోర్టు వచ్చినదని తెలిపారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేసి, గ్రామాల్లో ఫ్యాగింగ్, స్ప్రే చేయమని బ్లీచింగ్ చల్లుటకు గ్రామ కార్యదర్శి కి తెలిపారు. ఎవరికైనా ఏమై నా ఆరోగ్యపరమైన ఇబ్బందులుగా ఉన్నట్లయితే 108 వాహనాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ యూనిట్ ఆఫీసర్ ఓబిలి శెట్టి రామకృష్ణ, హెచ్ ఈ ఓ శ్రీనివాస్, సూపర్వైజర్ పద్మ, సిస్టర్లు కవిత, శ్రీలక్ష్మి, ఆశ నీలమ్మ, కారోబార్ మరియు ప్రజలు పాల్గొన్నారు.



# పిఎసి అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసిన మేడిపల్లి సత్యం.

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (సెప్టెంబర్:21)

ప్రజా పద్దుల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియచేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మోహన్ గౌడ్, రవీందర్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, శోభన్, కాశినాథ్ యాదవ్ , ఎండి ఇబ్రహీం, అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారు



# వినాయక చవితి సందర్భంగా అన్న సమారాధన చేసిన దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (సెప్టెంబర్:21) వినాయక చవితి సంధర్భంగా 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ మహాత్మాగాంధీ నగర్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని శుక్రవారం రోజున సందర్శించి, అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారం భించడం జరిగింది. కార్యక్రమంలో అభ్యస్ స్కూల్ అధినేత భాస్కర్, అనిల్ రెడ్డి, వెంకట్ నాయక్, వేలు, గణేషన్, నాగభూషణం, రాజ్యలక్ష్మి, అరుణ, సౌందర్య, శ్రీలత, కృష్ణవేణి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.

జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 21



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలను పరా మర్శించిన ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య. మహబూబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి పాల్గొనడం జరిగింది. రోడ్డు ప్రమాదంలో మరణించిన జాటోత్ శ్రీను కుటుంబాన్ని పరామర్శించి నారు మరియు సింగారంటు కాలనీ హైమత్ తల్లి మరణించగా ఆ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కారు పోతుల రామ్మూర్తి బొమ్మ కంటి రాంబాబు, మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్, పెనుగొండ పుల్లయ్య, దానిసరి భద్రయ్య, ఉన్నం రామయ్య, పుల్లూరి బాలరాజు, పసుపులేటి సతీష్, బోడ సాయి, భూక్య బాలకృష్ణ, దేశినేని రాంబాబు, గుర్రం అన్నపూర్ణ, సభావట్ రాందాస్, గంగావతు రామ్ కి, కొండ సంతోష్, బానోతు రాజు, మొండితోక యాకూబ్, బాదావత్ సామ్య, డబ్బా రాములు, చిర్ర లింగన్న, గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బీ సీ సంఘంచే జన్నారంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 21

ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు ప్రత్యేక తెలంగాణా తొలి, మలి దశ పోరాట వీరులు బడుగు బలహీన వర్గాల ముద్దు బిడ్డ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొండా లక్ష్మణ్ భాపూజీ గారి 12 వ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు. బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రస్తుత ఆసిఫాబాద్ జిల్లా తిరియాని ప్రాంతంలో జన్మించారని వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా నుండి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి బిసి నాయకుడుగా ఎదిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కె ఏ నరసింహులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య కో కన్వీనర్ కడార్ల నరసయ్య మూల భాస్కర్ గౌడ్ మామిడి విజయ్ . మంచిర్యాల జిల్లా కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ రేండ్లగూడ మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి అల్లం వెంకట్ రాజం ముదిరాజ సంఘం జన్నారం మండల అధ్యక్షుడు దండెవేణి శ్రీధర్ మున్నూరు కాపు సంఘం పొనకల్ పట్టణ ఉపాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ మంచిర్యాల డివిజన్ మోకు దెబ్బ అధ్యక్షుడు ఒళ్లాల నరస గౌడ్ , బాలిన రాము, విష్ణు ఆర్టిఏ కన్సల్టెంట్, బొద్దుల అంజన్న, ఎరుకల రమేష్ గౌడ్, కూడల శ్రీధర్ రావు, దోశ పరశురాం, నడిమెట్ల నరేందర్, శెట్టిపల్లి కృష్ణ, అయ్యోరు రవి, కందుల రమేష్, కుందారపు శేఖర్, కొత్త శ్రీనివాస్ , కోటేశ్ , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## కూకట్ పల్లి నూతన మార్కెట్ కమిటీ.

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (సెప్టెంబర్:21) కూకట్ పల్లి నియోజక వర్గం కూకట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కి నూతన ఛైర్మెన్ గా బాలానగర్ కు చెందిన కొండకింది పుష్పా రెడ్డి, వైస్ చైర్మన్ గా కైత్లాపూర్ కు చెందిన ప్రకాష్ ముదిరాజ్ మరియు డైరెక్టర్లు శనివారం కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ని బాలానగర్ లోని పార్టీ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి వారి నియామకానికి కృషిచేసి నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి , బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, లక్ష్మయ్య, తూము సంతోష్, కుక్కల రమేష్, శివ చౌదరి ,బచ్చుమల్లి పాల్గొన్నారు






## ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

సెప్టెంబర్ 21 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)చింతపల్లి మండల కేంద్రంలోని చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ రి.నెం.336/2024 ఆధ్వర్యంలో ఈ నెల 23 సోమవారం రోజున అక్షర ఐ హాస్పిటల్ అండ్ ఆప్టికల్స్ దేవరకొండ వారి యొక్క సహకారంతో వైద్య రంగం లో అనుభవం కలిగిన హైదరాబాద్ డాక్టర్లచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు ప్రెస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు శనివారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు...ఈ వైద్య శిబిరం లో ఉచిత కంటి పరీక్షలు, మందులు,లెజర్ సర్జరీ ద్వారా కంటి ఆపరేషన్ లు ఉచితంగా చేయబడుతాయాని తెలిపారు.. ఈ సందర్భంగా చింతపల్లి మండల, పరిసరప్రాంత ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగపరుచుకొవాలని కోరారు. అదేవిదంగా వివిధ పార్టీ లా నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు,కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు.

# మానుకోట ఎంఈఓ ఫుల్ చంద్ పై చర్యలు తీసుకోవాలి

**గిరిజన మహిళను అన్యాయం చేసిన వీరభద్రం ను వెంటనే సస్పెండ్ చేయాలి**

**విద్యాశాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం ను కోరిన**

**తేజవత్ వాసు నాయక్‌లి**

**ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**బోడ రమేష్ నాయక్ జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 21 తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో విద్యాశాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంని కలిసి మహబూబాబాద్ జిల్లాలో ఎంఈఓ ఫుల్ చంద్ యొక్క అవినీతి అక్రమాల గురించి దరఖాస్తు ఇచ్చిన అనంతరం వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రేకుల తండాకు చెందిన గుగులోతు సుగుణ కు గత 30 సంవత్సరాల క్రితం టేకుల తండాకు చెందిన గోగులోతు వీరభద్రం వివాహం జరిగి ఇద్దరూ సంతానం కలిగింది. ఆ తర్వాత వీరభద్రం ప్రభుత్వ ఉపాధ్యాయుడు అయి ఉండి, సమాజంలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పవలసిన స్థానంలో ఉండి చట్టానికి వ్యతిరేకంగా ఒక మహిళను మోసం చేస్తూ సరోజ అనే మహిళను 2 వ పెళ్లి చేసుకున్నాడు. ఆమెకు ఇద్దరు సంతానం. రెండో భార్య పేరుతో పాటు వారి పిల్లల పేర్లను తన సర్వీస్ బుక్కులలో, హెల్త్ కార్డులలో నమోదు చేపించుకొని మొదటి భార్య అయిన సుగుణను అన్యాయానికి గురి చేస్తున్నాడుఈ విషయంపై డి ఈ ఓ కి దరఖాస్తు చేసుకోక ఎంఈఓ పూలచంద్ ను ఎంక్వైరీ చేయమని రెండుసార్లు మేము జారీ చేయగా ఎంఈఓ ఫుల్ చంద్ ఉపాధ్యాయుడు వీరభద్రం దగ్గర డబ్బులకు కక్కుర్తి పడి వీరభద్రం కు అనుకూలంగా రిపోర్టు ఇచ్చాడు. ఈ విధంగా ఎంఈఓ ఫుల్ చంద్ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ గిరిజన మహిళను విద్యా వ్యవస్థను మచ్చ వచ్చేలా కార్యక్రమాలు చేస్తున్న ఎంఈఓ పూలుచందు పై చర్యలు తీసుకుంటూ మొదటి భార్య అయిన సుగుణను అన్యాయానికి గురి చేస్తున్న వీరభద్రం వెంటనే కోరారు ఈ కార్యక్రమంలో బాధితురాలు గూగులోతు సుగుణ జిల్లా యువజన అధ్యక్షుడు సాయి నాయక్ తదితరులు పాల్గొన్నారు

# దాతృత్వం చాటిన చిలువేరు సమ్మి గౌడ్

**దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేత**



సగురం లక్ష్మి పార్థివదేహానికి నివాళులర్పించిన సమ్మయ్య గౌడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 21 మహబూబబాద్ జిల్లా కేసముద్రం మండలం లో స్టేషన్ కిష్టాపురం కి చెందిన సగురం భాస్కర్,సగురం యాకయ్య ల తల్లి సగురం లక్ష్మి శనివారం అనారోగ్యంతో మృతి చెందారు.ఈ నేపథ్యంలో దహన సంస్కారాలకు ఆ నిరుపేద కుటుంబం ఇబ్బంది పడుతున్నారని స్థానికులు సమ్మయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ బాధితుడి ఇంటికి చేరుకొని లక్ష్మి పార్థివ దేహానికి సందర్శించి నివాళులర్పించారు. బాధితురాలి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. మృతురాలి కుటుంబానికి అన్ని వేళల అండగా ఉంటానని దహన సంస్కారాలకు మూడు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలు ఏ కష్టంలో ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తన వంతు సాయంగా సహాయం చేస్తానని తెలిపారు. నిరుపేద కుటుంబాల పట్ల చిలువేరు సమ్మయ్య గౌడ్ చూపుతున్న దాతృత్వానికి కిష్టాపురం వాసులు, యువత సమ్మిగౌడ్ ను ఈ సందర్భంగా అభినందించారు.ఈ పరామర్శలో వారి వెంట జల్లంపల్లి శ్రీను, లింగాడపు యాకన్న, కొంగరి శ్రీను,జల్లంపల్లి శ్రీను,కొంగరి రమేష్, బిర్రు యుగేందర్, తాళ్లూరి కుటుంబ,తేళ్ళ ఆనంద్,కొంగరి అనిల్, జల్లంపల్లి బిక్షపతి, జల్లంపల్లి సాయిబాబా, కొంగరి అర్జున్, జల్లంపల్లి శ్రీకాంత్, సుధాకర్,మనోజ్, మైదం బిక్షపతి, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# సామాజికమాధ్యమాలు సమాజహితం కోసం ఉపయోగపడాలి

**ఇన్ స్టాగ్రాం సహాయంతో రూ.21లక్షలు సహాయం చేసిన కురవి యువకుడు**

**రఘు ను అభినందించి, సత్కరించిన జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 21 మహబుబాబాద్ జిల్లా సోషల్ మీడియా ప్రస్తుతం ప్రతిఒక్కరికి అందుబాటులోకి వచ్చిందని, సామాజిక మాధ్యమాలను సక్రమంగా వినియోగించడం ద్వారా సమాజహితం కోసం ఉపయోగపడేలా చూడాలని మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ కోరారు. నర్సింహులుపేట మండలం బొజ్జన్నపేట గ్రామానికి చెందిన ఓ..మహిళ ఆకస్మాత్తుగా మరణించడంతో ఆమె ఇద్దరు పసిపిల్లలు దిక్కులేనివారయ్యారు. ఈ..అంశాన్ని మహబూబాబాద్ జిల్లా కురవి మండలకేంద్రానికి చెందిన గంగరబోయిన రఘు తన ఇన్ స్ట్రాగ్రాం ఖాతాలో పోస్ట్ చేసి దాతలు ఆదుకోవాలని కోరారు. పెద్ద ఎత్తున దాతలు స్పందించడంతో రూ.21లక్షల రూపాయలు ఆ.. అత్యంత నిరుపేదకుటుంబానికి ఆర్థికసహాయంగా అందింది. ఈ..విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ గంగరబోయిన రఘును మహబూబాబాద్ లోని తన చాంబర్ లో శనివారం ప్రత్యేకంగా కలిసి అభినందించి శాలువకప్పి సత్కరించారు. మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్ఐ సతీష్ లు కూడా రఘును సత్కరించి అభినందించారు. అంగవైకల్యంతో బాదపడుతున్న వారికి దాతల సహకారంతో వీల్ చైర్లు అందజేయడం, ఆపదలో, ఇబ్బందులలో ఉన్నవారికి ఆర్థికచేయూతను అందజేయడం వంటి ఎన్నో కార్యక్రమాలు సోషల్ మీడియా ద్వారా చేస్తున్న రఘు భవిష్యత్ లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేయాలని ఎస్పీ సూచించారు. మత్తుమందుల వాడకం, గంజాయి, బెల్లం వంటి నిషేదితవస్తువుల అక్రమరవాణా, సైబర్ నేరాల నియంత్రణ, ఈవ్ టీజింగ్ కు అడ్డుకట్ట వంటి అంశాలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయాలని ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ సూచించారు. తనను గుర్తించి అభినందించి, ఆశీస్సులు అందించిన లిజిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ కు గంగరబోయిన రఘు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ..కార్యక్రమంలో రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్ఐ సతీష్, దుడ్డెల వినోద్ పాల్గొన్నారు.

# అనదలకు అన్నదానం చేసిన భూక్యా బాలు నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 21 మహబూబబాద్ పట్టణంలో గ్లోబల్ పీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ లోని స్థానిక కురివి గెట్ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద మరియు రైల్వే స్టేషన్ లలో అన్నదానం కార్యక్రమం చేశారు. గ్లోబల్ పీస్ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ,ప్రొఫెషనల్ మల్టీ పర్పస్ ఇంటర్నేషనల్ సోషల్ వర్కర్ మహాత్మాగాంధీ జాతీయ అవార్డు గ్రహీత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, ప్రపంచ శాంతి అవార్డు గ్రహీత, జాతీయ నాయకులు, అందరివాడు,భూక్య బాలు నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మహబూబాబాద్ వారు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా భావించి ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే నినాదంతో మహబూబాబాద్ లోని కురవి గేట్ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద మరియు రైల్వే స్టేషన్ లలో నిరుపేదలకు అనాధలకు అన్నదానం కార్యక్రమం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు చేసినప్పుడే సమాజం మనుగడ సాధిస్తుందన్నారు ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు దాతలు ముందుకు వచ్చి ఇలాంటి నిరుపేదలను ఆదుకోవాలని అన్నారు, వీరి కొరకు ప్రభుత్వం నివాస గృహాలు కట్టించి వీరి పిల్లలకు ఉచిత విద్యను అందించాలనారుఈ యొక్క కార్యక్రమంలో సంస్థ జాతీయ ఉపాధ్యక్షులు రూపురెడ్డి రెడ్డి నవీన్ రెడ్డి ఆర్గనైజర్ గుగులోత్ వేణుగోపాల్ నాయక్ ప్రధాన సలహాదారులు భూక్యా సురేందర్ నాయక్ ,కోఆర్డినేటర్ గుగులోతు లాల్ బహుదూర్ శాస్త్రి, కాంగ్రెస్ జిల్లా నాయకులు యక్. కె. భదిరుద్దీన్, యువ నాయకులు రణబోతు ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# డివిజన్ స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయండి



సెప్టెంబర్ 21 (జనసముద్రంన్యూస్ చింతపల్లి) చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దేవరకొండ డివిజన్ స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలను ఈనెల 25, 26తేదీలలో నిర్వహిస్తున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కదుకుంట్ల అనంత రెడ్డి శనివారం గ్రామ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.....మండల స్థాయి ఎస్ జి ఎఫ్ పోటిల్లో గెలుపొందిన క్రీడాకారుల కు కుర్మేడు పాఠశాలలో బుధ,గురువారాలు రెండు రోజులు 12 మండలాలు 144 టీం లతో ఎస్ జిఎఫ్ డివిజన్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. ఈ క్రీడలలో అండర్ 17 బాలబాలికలకు , అండర్ 14బాల బాలికలకు కబడ్డీ,కోకో, వాలీబాల్, నిర్వహిస్తున్నట్టు తెలిపారు, ఎస్ జిఎఫ్ నియమ నిబంధనలు అండర్ 14 విభాగం లో పాల్గొనే విద్యార్థుల పుట్టిన తేదీ 01.01.2011 తర్వాత పుట్టిన వారు మరియు అండర్ 17 విభాగం లో 01.01.2008 తర్వాత పుట్టినవారు అర్హులు కబడ్డీ విభాగం లో బరువు అండర్ 14 బాలికలు 48%ఖస్త్రం%, బాలురు 51 %నిస్త్రం%, అండర్ 17 విభాగం లో బాల బాలికలకు 55%నిస్త్రం% బరువు ఉన్నవారు అర్హులు అని తెలిపారు.... గ్రామ పెద్దలు సహకరించి టోర్నమెంటులో రెండు రోజుల భోజన వసతి ఉప్పు శ్రీశైలం, మాజీ సర్పంచ్ గౌని జంగయ్య లు, క్రీడా పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు షీల్డ్ జ్ఞాపికలు మాజీ తాజా సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు చిక్కొండ సాయి తో పాటు పలువురు పెద్దలు సహకారం అందిందిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి హరినాయక్ మాట్లాడుతూ.. కుర్మేడ్ హైస్కూల్లో డివిజన్ స్థాయి క్రీడా పోటీలు రెండోసారి నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడా పోటీలకు సహకరించిన దాతలకు ఎంఈఓ గురువారావు, పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో డివిజన్ ఎస్ జి ఎఫ్ సెక్రటరీ సౌజన్య, కుర్మేడు పిడి చంద్రయ్య , కురంపల్లి పీడీ తస్లీమ్, మాజీ జెడ్పిటిసి హరినాయక్, మాజీ సర్పంచ్ గౌని జంగయ్య, చిక్కొండ సాయి, కేతావత్ శ్రీను, బుర్రి కృష్ణయ్య, విజయ్, ఇస్లావత్ కృష్ణ, అనంతుల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు,

# డ్రైవర్ని పరామర్శించి టీజీఎస్ఆర్టిసి ఎండి సజ్జనార్

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (సెప్టెంబర్:21)

ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని టీజీఎస్ఆర్టిసి ఎండి సర్జనార్ తెలిపారు. అంతేకాకుండా పోలీస్ శాఖ సహకారంతో నిందితులపై రౌడీషీట్స్ వారిపై దాఖలు చేసి తగిన శిక్ష పడేలా చేస్తామని చెప్పారు. దాడికి గురైన డ్రైవర్‌ను పరామర్శించిన టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ డ్రైవర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తమ సిబ్బందిపై దాడులకు పాల్పడితే తీవ్రమైన కఠిన చర్యలుంటాయని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. నిందితులపై పోలీస్ శాఖ సహకారంతో రౌడీ షీట్స్ తెరుస్తామని ఆయన స్పష్టం చేశారు. దుండగుల చేతిలో దాడికి గురై తార్నాక ఆర్టీసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కుషాయిగూడ డిపో డ్రైవర్ దారవత్ గణేష్‌ను వీసీ సజ్జనర్ శనివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితితో పాటు దాడి జరిగిన తీరును ఆయనను అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డ డ్రైవర్ కు టీజీఎస్ఆర్టీసీ పూర్తిగా అండగా ఉంటుందని, ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా కల్పించారు. డ్రైవర్‌కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. శుక్రవారం ఉస్మానియా యూనివర్శిటీ వై జంక్షన్ వద్ద సంఘటన జరిగింది, అఫ్జల్ గంజ్ నుంచి ఘట్‌కేసర్‌కు వెళ్తున్న రూట్ నంబర్ 231/1 మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులో విధులు నిర్వర్తిస్తోన్న డ్రైవర్ గణేష్‌పై దుండగులు విచక్షణరహితంగా దాడి చేశారు. ఎలాంటి తప్పు లేకున్నా బస్సును రోడ్డుపై ఆపి సీటులో కూర్చున్న డ్రైవర్‌ను అసభ్యపద జాలంతో దూషిస్తూ ఆరుగురు తీవ్రంగా కొట్టారు. డ్రైవర్ గణేష్ కు తీవ్ర గాయలవడంతో డ్రైవర్ అపస్మారక స్థితలోకి వెళ్లిపోయారు. వెంటనే ఆయనను తార్నాకలోని ఆర్టీసీ ఆస్పత్రికి తరలిం చారు. ఈ ప్రమాదంలో తమ డ్రైవర్‌ది ఎలాంటి తప్పులేదని, బైక్‌లపై వచ్చి ఉద్దేశపూర్వకంగా దుండగులు దాడికి పాల్పడ్డారని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేయగానే.. హైదరాబాద్ కమిషనరేట్ ఉస్మానియా యూనివర్శిటీ పోలీసులు



వెంటనే స్పందించారని చెప్పారు. దుండగులపై బీఎన్ఎస్‌లోని 109, 132, 352, 351(2), ర్ /డబ్లు 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారన్నారు. ఐదుగురు దుండగులను శనివారం అరెస్ట్ చేశారని తెలిపారు. ప్రజల మధ్య విధులు నిర్వర్తించే టీజీ ఎస్ ఆర్టీసీ సిబ్బందిపై దాడి చేయడం బాధాకరమన్నారు. తమ సిబ్బంది ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే, మనోవేదనకు గురిచేసే ఇలాంటి దాడులను యాజమాన్యం ఏమాత్రం సహించబోదని, నిందితులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. డ్రైవర్‌ను పరామర్శించిన వారిలో జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, తార్నాక ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శైలజామూర్తి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, ఆస్పత్రి ఓఎస్డీ సైది రెడ్డి, సికింద్రాబాద్ ఆర్ఎం ఖుష్రోషా ఖాన్, ఉన్నారు.

# మట్టి వినాయకుల ను పూజిద్దాం పర్యావరణం ను పరిరక్షిద్దాం

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (సెప్టెంబర్:21) శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు వినాయక చవితి పర్వదినం శుభాకాంక్షలు తెలిపిన పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ లో వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చే వాడు వినాయకుడు. అని అందుకే ఆయన్ను విఘ్నేశ్వరుడు అంటారు అని ఎంతోమంది దేవుళ్లు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆదిదేవుడుగా కొలుస్తారు అని ఏనుగు తల, మనిషి శరీరం కలిగి ఉండి ఒకే దంతం కలిగి ఉండటంచేత ఏకదంతుడుగా కీర్తించబడుతున్నాడు అని దేవగణాలకు అధిపతి కాబట్టి గణపతిగా పూజలు అందుకుంటున్నాడు అని సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయక చవితిని అందరూ ఘనంగా జరుపుకుంటారు.అని ఎమ్మెల్యే గాంధీ తెలియజేసారు.పండుగ ను చక్కటి వాతావరణం లోకుటంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా ,సంతోషకరంగా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగినది .అదేవిదంగా వినాయక చవితి పండుగ ను ఘనంగా నిర్వహించుకోవడానికి అన్ని రకాల వసతులు కలిపించాలని ,పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించడం జరిగినది .ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చక్కటి వాతావరణం లో జరుపుకునేందుకు వీలుగా అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం మరియు చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం



చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని , అదేవిధంగా పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని, ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని, మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా భవిష్యత్ తరాల ను దృష్టిలపెట్టుకొని సమాజ హితం పర్యవరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ హితం ప్రతి ఓక్కరు మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయకవిగ్రహాల ద్వారా చెరువులు కలుషితం అవుతాయి అని ,పర్యావరణ సమతుల్య త దెబ్బ తింటుంది అని కావున భావితరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పూజించి పర్యావరణంను పరిరక్షించాలని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మోహన్ గౌడ్, రవిందర్ రావు, రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నరేందర్ బల్లా, ప్రవీణ్ , సందీప్ రెడ్డి, బసవయ్య మరియు కాలనీ వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు

# గుండెపోటు వచ్చిన ప్రయాణికున్ని కాపాడిన జీడిమెట్ల ఆర్టీసీ సిబ్బంది.

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (సెప్టెంబర్:21) బస్సులో గుండెపోటు వచ్చిన ప్రయాణికుడికి సీపీఆర్ చేసి ఆస్పత్రికి తరలించిన తమ సిబ్బందిని (టి జి ఎస్ ఆర్ టి సి) యాజమాన్యం అభినందించింది. హైదరాబాద్ బస్ భవన్‌లో శనివారం జీడిమెట్ల డిపోనకు చెందిన కండక్టర్ అంజలి, డ్రైవర్ సైదులును ఉన్నతాధికారులతో కలిసి ఎండీ వీసీ సజ్జనర్ ఘనంగా సన్మానించారు. జీడిమెట్ల డిపోనకు చెందిన 192/1 రూట్ నంబర్ బస్సు శుక్రవారం బాలానగర్ నుంచి బహదూర్‌పల్లి వైపునకు వెళ్తుండగా. చింతల్ ఐడీపీఎల్ బస్ స్టాప్ వద్దకు రాగానే మురళికృష్ణ అనే ప్రయాణికుడికి గుండెపోటు వచ్చింది. ఈ విషయాన్ని కండక్టర్ అంజలి గుర్తించి డ్రైవర్ సైదులును అప్రమత్తం చేసి బస్సును ఆపించారు. వెంటనే 108 కాల్ చేశారు. ఒక ప్రయాణికుడి సాయంతో మురళికృష్ణకు సీపీఆర్ చేశారు. అనంతరం ఆయనను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. సమయస్ఫూర్తితో వ్యవహారించి.. ప్రయాణికుడికి సీపీఆర్ చేసి ఆస్పత్రికి తరలించిన కండక్టర్ అంజలి, డ్రైవర్ సైదులును ఈ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మెచ్చుకున్నారు. ఆపద సమయంలో సేవా తర్పరతను ఆర్టీసీ సిబ్బంది చాటుతుండటం గొప్ప విషయమని అన్నారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాల కు చేర్చడంతో పాటు వారి ఆపద సమయంలో తాము ఉన్నామని భరోసా కల్పిస్తున్నారని



చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మునిశేఖర్, చీఫ్ పర్సనల్ మేనేజర్ ఉషా దేవి, జీడిమెట్ల డిపో మేనేజర్ అంజనేయులు, తదితరులు ఉన్నారు.



## అతిథి ఉపాధ్యాయుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

జనసముద్రం సెప్టెంబర్ 21: డిండి:-

నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాలలో బోధించేందుకు గాను అతిథి ఉపాధ్యాయుల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ దోమ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.పిజిటి తెలుగు 01,పిజిటి ఇంగ్లీషు 01,టీజీటీ ఇంగ్లీషు01,పిజిటి మ్యాస్ 02, పిజిటి కామర్స్ 01,పిజిటి ఎకనామిక్స్ 01 లలో ఖాళీగా ఉన్న సంబంధిత సబ్జెక్టులకు గాను దరఖాస్తు చేసుకునేవారు పీజీ,బీఈడీ,టెట్ కనీస విద్యార్హత కలిగి ఉండాలని ఆయన సూచించారు.ఆసక్తి కలవారు ఈనెల 23 సోమవారం లోపు వారి పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపాల్ కోరారు.



## బోర్ వెల్ కు మోటార్ బిగింపు

జన సముద్రం న్యూస్ భీమారం: భీమారం మండలంలోని కొత్త పెల్లి గ్రామంలో మూడవ వార్డులో బోర్వెల్ మోటార్ చెడిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్టస్థానిక కాంగ్రెస్ నాయకులు అన్న మొల్ల అశోక్ చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకుపోగా తక్షణమే స్పందించి మోటారు అందించడం జరిగిందని స్థానిక నాయకులు తెలిపారు సమస్యను తొందరగా పరిష్కరించినందుకు ఎమ్మెల్యే గారికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సందీప్ మహేష్ సంపత్ సంతోష్ రవి జీవన్ మధు నయ్య పాల్గొనడం జరిగింది



## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అండగా ఉంటుంది: ఎమ్మెల్యే పాయం.

జన సముద్రం న్యూస్,పినపాక, సెప్టెంబర్ 21.పినపాక మండల కేంద్రంలో భూపాల పట్నం గ్రామపంచాయతీలో నూతన పంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పెషల్ ఆఫీసర్ కంటిపూడి వెంకటేశ్వరరావు తో కలిసి ప్రారంభించారు.ఉత్తమ గ్రామపంచాయతీగా భూపాలపట్నం ఎంపిక కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావును, సర్పంచ్ కృష్ణంరాజు, ఉప సర్పంచ్ నిట్ట వెంకటేశ్వర్లు ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మహిళలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిన విధంగా ప్రతి హామీని అమలు పరచామని తెలియజేశారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, గ్యాస్ 500 కే అందిస్తున్నట్లుగా తెలిపారు. అక్టోబర్ 2 నుండి నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లుగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారని, ఇందిరమ్మ ఇళ్లను త్వరలోనే ప్రారంభిస్తామని, నియోజకవర్గానికి 3500 సిద్ధంగా ఉన్నాయని, ప్రతి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇల్లులు ప్రభుత్వం మంజూరు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేస్తామని తెలిపారు. మహిళలను గృహ జ్యోతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఎవరికైనా ఆపద వస్తే తనను సంప్రదించాలని, వారికి హైదరాబాదులో ఉచితంగా ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేపిస్తామని తెలిపారు. మహిళలు అధైర్యపరవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం, భూపాలపట్నం మాజీ సర్పంచ్ కృష్ణంరాజు, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి, బండారు సాంబయ్య, నవాతి శీను, శ్రీనివాస్ రెడ్డి, సీతయ్య, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్వర్యంలో ఆర్డీవో, తహసిల్దార్ కు హుజురాబాద్ మండల కేంద్రంలో వినతిపత్రం

జనసముద్రం న్యూస్:(సెప్టెంబర్ 21) హుజురాబాద్.తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి పలువురు విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి తగిన విధంగా ఆదుకుంటామని ప్రకటించడం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని నాయకులు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం అనేక వర్గాలకు పెద్దపీట వేస్తుందని, అలాగే తెలంగాణ ఉద్యమకారుకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,పెన్షన్ అమలు చేయాలని,తెలంగాణ ఉద్యమకారుకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని తెలంగాణ ఉద్యమకారుల పక్షాన కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి,కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ ఎక్కటి సంజీవరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కన్నెబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ జడ్పిటిసి సరోజనా ప్రభాకర్,ఊకంటి మల్లాచారి, తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకులు కె.యు జె ఎ సి వ్యవస్థాపక సభ్యుడు జవ్వాజి కుమార్(జే.కె),అన్నం ప్రవీణ్,దబ్బట రాజు, మల్లేష్,కంది దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 28న హైదరాబాద్‌కు రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (సెప్టెంబర్:21)

ఈనెల 28న హైదరాబాద్‌కు రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 28న హైదరాబాద్‌కు రానున్నారు. ఈ మేరకు పర్యటన ఖరారైనట్లు రాష్ట్రపతి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రపతి ముర్ము ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో 11.50 గంటలకు హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి 12:20కి నల్సార్ యూనివర్సిటీలో జరిగే యూనివర్సిటీ 21వ కాన్వొకేషన్‌కు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.



## ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవడానికి

### -హైడ్రాకు మరిన్ని అధికారాలు కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి

ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాకు మరిన్ని అధికారాలు కల్పించారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన సాయంత్రం తెలంగాణ మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో భేటీ సమక్షంలో కేబినెట్ నిర్ణయాలను మంత్రులు వివరించారు. హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ ఉండేలా నిబంధనలు సడలించామని తెలిపారు. హైడ్రాకు అవసర మైన సిబ్బందిని వివిధ విభాగాల నుంచి డిప్యుటేషన్‌పై రప్పిస్తున్నట్టు వెల్లడించారు. రాష్ట్రంలో 169 మంది అధికారులు, 964 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని హైడ్రాకు కేటా యించినట్టు ముఖ్యమంత్రి తెలిపారు. వీటితోపాటు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కేబినెట్ మంత్రులు, తదితరులు పాల్గొన్నారు



## నిరుపేద కుటుంబానికి బియ్యం వితరణ

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 21

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కాచినపల్లి గ్రామపంచాయతీ మద్య గుంపు గ్రామానికి చెందిన అత్యంత నిరుపేద కుటుంబమైన ఏప పెద్దులు స్వర్గస్తులైనారని తెలుసుకొని వారి కుటుంబ దీనస్థితిని మరియు వారి కుటుంబము అత్యంత నిరుపేద కుటుంబమని తెలుసుకొని చలించి పోయి ఎంతో కొంత ఆర్థిక సహాయం చేయాలని దృఢసంకల్పంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్షిక రాజు ఏప పెద్దులు కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని చెప్పారు. రేపు ఆదివారం రోజున ఏప పెద్దులు దశదిన కర్మలు ఉన్నందున కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్షిక రాజు 25 కే జీ రైస్ బ్యాగును వితరనగా అందజేసినారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బచ్చల ఎర్రయ్య అల్లెం సాంబశివరావు బచ్చల రామ్మూర్తి జబ్బ శ్రీను అల్లెం బాబురావు యువకులు తాటి లక్ష్మీనారాయణ అల్లెం కృష్ణ అల్లెం అనూక్ స్వర్ణభాకా సంతోష్ తాటి గణేష్ చింత సుమన్ పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### - మర్రిగూడ మండల సిఐ నవీన్.

సెప్టెంబర్ 21 (జనసముద్రంన్యూస్ చింతపల్లి).యువత విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని మాదకద్రవ్యాలకు విద్యార్థులు యువత దూరంగా ఉండాలని నాంపల్లి సిఐ నవీన్ అన్నారు. చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వర్ నగర్ ( మాల్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ నవీన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సిఐ నవీన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠాలు శ్రద్ధగా విని ప్రణాళికతో చదువుకొని ముందుకెళ్లలన్నారు. నవసమాజ స్థాపన కోసం విద్యార్థులు యువత కృషి చేయాల్సిన ఎంతైనా అవసరం ఉందన్నారు. అనంతరం అధ్యాపకులు సీఐ నవీన్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చేల్లం పాండురంగారావు, గోడుకొండ్ల పంచాయతీ కార్యదర్శి జేరుపుల పద్మ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఉపాధ్యాయ బృందం ఎండి .అన్వర్, గోపాల్, ప్రవీణ్ శర్మ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



## సంక్షోభంలోనూ చంద్రబాబు వల్లే సంక్షేమం : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి

### - ప్రజల వద్దకే పాలన : జూలకంటి

జనసముద్రం న్యూస్ కారంపూడి సెప్టెంబర్ 21.కారంపూడి పట్టణంలోని టౌన్ సెంటర్ నందు "ఇది మంచి ప్రభుత్వం " కార్యక్రమాన్ని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన 'ఇది మంచి ప్రభుత్వం' బ్రోచర్ ను ఆవిష్కరించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం రాతి యుగం నుంచి స్వర్ణయుగం దిశగా అడుగులు వేస్తోందని అయన చెప్పారు. తమది అసలైన ప్రజా ప్రభుత్వమని ప్రజలే చెప్పడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం అంతగా ఉంటుందంటూ భరోసా కల్పించారు. ప్రజలకు సంక్షేమ అందించే దిశలో పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉన్నం. లక్ష్మీనారాయణ, పంగు లూరి అంజయ్య, పంగులూరి పుల్లయ్య, చప్పిడి రాము, బొల్లినేడి శీను, గోళ్ల సురేష్ యాదవ్, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, మునుగోడు సత్యం, కర్ణం సైదారావు, బాలు నాయక్, తుపాకులు రత్తయ్య, ఎంపీడీఓ గంట శ్రీనివాసరావు, ఈఓ పిఆర్డి సత్య ప్రసాద్, ఏపీఓ కోటిరెడ్డి, కోటమి నేతలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## పెరిగిన రోడ్డు ఆక్రమణలు, పట్టించుకోని అధికారులు.

జనసముద్రం న్యూస్ మాచర్ల సెప్టెంబర్ 21.

పల్నాడు జిల్లా మాచర్లలో రోడ్డు ఆక్రమణలు ఎక్కువయ్యాయి. పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట మున్సిపల్ డ్రైనేజీ హద్దును అతిక్రమించి 15 నుండి 20 అడుగుల మేర రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీంతో పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో ట్రాఫిక్ కు అంతరాయం కలిగి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయంపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని పట్టణవాసులు కోరుతున్నారు.




## న్యూటన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల వారి ఆధ్వర్యంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్.

జనసముద్రం న్యూస్ మాచర్ల. సెప్టెంబర్ 21.

శనివారం మాచర్ల పట్టణంలోని న్యూటన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల లో డిజాస్టర్ మానెజ్ మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం జరిగింది. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను శ్రీ సవ్యసాయి సేవా సంస్థల వారు ఆధ్యర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవా సంస్థల రాష్ట్ర డిజాస్టర్ మానెజ్ మెంట్ సమన్వయ కర్త బండి సురేష్ (విశాఖపట్నం వాస్తవ్యులు) హాజరై ఒకరోజు శిక్షణ, కళాశాలలో పిల్లలకు ఇవ్వటం జరిగింది. ఈ ప్రోగ్రామ్ లో CPR చేయుట, మంటలను అదుపు చేయుట, వరదల వల్ల వచ్చే ఇబ్బందులు ఎదుర్కొనుట వంటి వివిధ రకములైన అంశాలపై (16 అంశాలపై) శిక్షణ ఇవ్వటం జరిగింది.ఈ శిక్షణలో పల్నాడు జిల్లా శ్రీ సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు శ్రీ ఉమంధవ్, పల్నాడు జిల్లా డిజస్టర్ మానేజ్- మెంటు సమన్వయ కర్త దాగమల్లేశ్వరరావు, కళాశాల పిన్సిపాల్ డాఎఎ జగదీశ్వర్ రెడ్డి, మరియు కళాశాల సెక్రటరీ శ్రీ శ్రీనివాసరెడ్డి. మరియు కళాశాలలోని అధ్యాపకులు సహకారం అందించారు.

# సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం

**మెగా డిఎస్సి ద్వారా ఉద్యోగ అవకాశాలు**

**ప్రజల మధ్య ప్రభుత్వం 100 రోజుల పండుగ**

**వందరోజుల పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారు**

**రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



సంబేపల్లి, జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ ,21ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఆర్థిక సంక్షోభంలోనూ ప్రజలందరికీ సంక్షేమాన్ని అందిస్తున్నామని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సంబేపల్లి మండలంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం – ప్రజా వేదిక కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వం ఆర్థికంగా ఎన్నో సవాళ్లు, ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధిని చేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని ప్రజలందరికీ న్యాయం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు నేడు వందరోజుల పండుగను ప్రజల మధ్య జరుపుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న ప్రజలు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సుఖ సంతోషాలతో జీవనం గడుపుతున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాకుండా సాధ్యం కానివి కూడా అమలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు.ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లలో భాగంగా పేద ప్రజలందరికీ గౌరవప్రదమైన జీవితాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో చెప్పిన మాట ప్రకారం పెన్షన్ మొత్తాన్ని పెంచి వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు మేలు కలుగజేస్తుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని వివిధ కేటగిరీలకు చెందిన పెన్షన్లు వారి ఇంటి వద్దనే ప్రతినెల ఒకటో తేదీన 100% పంపిణీ చేయడం జరుగుతోందన్నారు.ఉదయం 5–30 గంటలకంతా పెన్షన్ పంపిణీ దారులు క్షేత్రస్థాయిలో ఉండి 6 గంటలకు పెన్షన్ మొత్తాన్ని లబ్ధిదారులకు ఇవ్వడంతో అవ్వ తాతల ముఖంలో చిరునవ్వు కనిపిస్తోందన్నారు. గతంలో వాలంటీర్లకు నెలకు 5000 జీతం ఇచ్చి వారిని ఎన్నికల ప్రచారానికి ఉపయోగించుకుని వారికి అన్యాయం చేయడం జరిగిందన్నారు.గతంలో ఉద్యోగాలు లేక ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు ఉన్నాయని నేడు రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 16,437 టీచర్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను నివారించేందుకు చర్యలు చేపడుతుందన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలు ఎవరు ఆకలితో పస్తులు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో తిరిగి అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో ప్రతి పేదవాడు నేడు మూడు పూటలా భోజనం చేసి సుఖ సంతోషాలతో జీవిస్తున్నారన్నారు.అన్న క్యాంటీన్ల ద్వారా రాష్ట్రంలో ఎక్కడ కూడా ఆకలి కేకలు అనేటివి ఉండవన్నారు.అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే ఉదయం ఇడ్లీ/పూరి/ఉప్మా/పొంగల్, చట్నీ, సాంబార్, లంచ్– డిన్నర్లో అన్నం, కూర, పప్పు, సాంబార్, పెరుగు, పచ్చడి ఇవ్వడం జరుగుతుందన్నారు. గత 100 సంవత్సరాలలో ఎప్పుడు రాని వరదలు వచ్చి విజయవాడలో ప్రజలు నీటమున ఇవ్వడం జరిగిందని దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 12 రోజులపాటు బస్సులోనే ఉండి వరద బాధితులకు భోజనం, నీళ్లు మాత్రలు వంటి అన్ని వసతులు ఏర్పాటు చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న కోట్లాదిమంది రైతులు ఉరి వేసుకునే విధంగా తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దుచేసి రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు.డ్వాక్రా మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసేందుకు వారికి ఐదు నుంచి పది లక్షల వరకు రుణాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం డ్యాం నిర్మాణానికి కేంద్రం నుంచి 12,500 కోట్ల రూపాయల నిధులతో పూర్తి చేసేందుకు విశేష కృషి చేస్తున్నారన్నారు.పోలవరం డ్యాం పూర్తయితే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు పుష్కలంగా నీరు అందే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత 2014 సంవత్సరంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిని రాజధానిగా నిర్మిస్తే, గత ప్రభుత్వం మూడు రాజధానులు అంటూ అమరావతి నిర్మాణాన్ని తుంగలోకి తొక్కేసిందన్నారు. నేడు ముఖ్యమంత్రి వర్యులు 15 వేల కోట్ల రూపాయలతో అమరావతిని అద్భుతంగా నిర్మించేందుకు ముందుకు వెళుతున్నారు. గతంలో ప్రజలు నాసిరకమద్యం తాగి అనారోగ్యానికి గురి అయ్యే వారని నేడు మన ముఖ్యమంత్రి అక్టోబర్ 1వ తేదీ నుంచి నాణ్యమైన మద్యం విధానాన్ని అమలులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్రం అభివృద్ధికి అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా రాయచోటి నియోజకవర్గం కూడా తమ వంతు బాధ్యతగా రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు ఇందుకు ప్రజలందరూ సహకరించి ముందుకు రావాలన్నారు.అనంతరం మంత్రివర్యులు ఇది మంచి ప్రభుత్వం అనే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రంగస్వామి, డిపిఓ ధనలక్ష్మి, హౌసింగ్ పీడీ శివయ్య, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వందరోజుల పాలన భేష్ ఎమ్మెల్యే పల్లా

జనసముద్రంన్యూస్, పెద గంట్యాడ,విశాఖపట్నం,సెప్టెంబర్21



కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనపై సర్వత్రా హర్షం వ్యక్తమవు తోందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు జీవీఎంసీ 65 వ వార్డు వికాస్ నగర్ ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో ఇది మంచి ప్రభుత్వం పేరుతో వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు ముఖ్య అతిథిగా పల్లా పాల్గొని మాట్లాడారు గత ఐదేళ్ల వైకాపా పాలనలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు నలిగిపోయారని ఆవేదన వ్యక్తంచేశారు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి అభివృద్ధి సంక్షేమాన్ని పక్కన పెట్టేసారని ఆరోపించారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు,ఎంపీ పురందేశ్వరి రాష్ట్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు సమర్థవంతంగా పాలన అందిస్తుంటే వైకాపా నాయకులు ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా ప్రభుత్వ%శీ% అడుగులు వేస్తోందని అన్నారు గతంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఉండేదని కూటమి ప్రభుత్వంలో అటువంటి వాటికి స్వస్తి పలికి పారదర్శకంగా పాలన అందిస్తున్నట్లు తెలిపారు అనంతరం వంద రోజుల పాలన బ్రోచర్ ను ఆవిష్కరించారు కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ పద్మావతి,జోనల్ కమిషనర్ శేషాద్రి,కూటమి నేతలు కోన తాతారావు,కరణంరెడ్డి నరసింగ రావు,గడసాల అప్పారావు,తిప్పల రమణారెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాస్,కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్,రాజాన రామారావు, బైపిల్లి గాంధీ,రట్టి వాసు ,రెయ్యి రత్నం, కృష్ణ,స్వరూ పారాణి,సుజాతసింగంపల్లి దేముడు,శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# స్టీల్‌ప్లాంట్ రక్షణకు ప్రత్యేక మిషన్ ఏర్పాటు చేయాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు డమాండ్**



జనసముద్రంన్యూస్,విశాఖపట్నం,సెప్టెంబర్21రాష్ట్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను అడ్డుకోడానికి, ఈ ప్రాంత ప్రజల ప్రయోజనాలను కాపాడడానికి ప్రత్యేక మిషన్ ఏర్పాటు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం విశాఖలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం (ఎవికె)లో సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడుతో కలసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ '100 రోజుల్లో రాష్ట్రంలోని టిడిపి సర్కారు మాటలకు తగ్గట్టుగా చేతల్లో నిర్థిష్ట చర్యలేవీ తీసుకోలేదని ఎద్దేవా చేశారు. 'ప్లాంట్‌కు బొగ్గు సరఫరా చేయకుండా, బ్లాస్ట్ ఫర్నేస్ తెరిపించకుండా కార్మికులు ఎలా పనిచేస్తారని ప్రశ్నించారు. పెట్టుబడుల్లేవు, ఆఫీసర్ల జీతాల్లో 30శాతం కోతపెట్టడం, కాంట్రాక్ట్ కార్మికులకు 4 నెలలుగా జీతాలివ్వక పోవడం, ఎంప్లాయిస్‌కు వేజ్‌రివిజన్ చేయకపోవడం వంటి దుర్మార్గపు చర్యలకు పూనుకుంటోందని విమర్శించారు. 500కోట్లు ఇచ్చి చేతులు దులుపుకోవడం కాకుండా తక్షణమే రూ.15వేల కోట్ల రుణాన్ని కేంద్రం నుంచి తెచ్చేవిధంగా రాష్ట్రంలోని కూటమి భుజస్కందాల పై ఉందన్నారు. ఏద్కెనా ఒక ప్రాజెక్ట్ సక్సెస్ కావాలంటే మిషన్ మోడ్‌లో పని చేయాలని స్టీల్‌ప్లాంట్‌ను కాపాడేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యక్ష పర్యవేక్షణలో ఒక 'మిషన్' ఏర్పాటు చేసి షెడ్యూల్ ప్రకారం ఉత్పత్తి పెంచడానికి, రా మెటీరియల్ కోసం, సెయిల్‌లో విలీనం వంటి పనుల నిర్వహణ జరిగేలా చూడాలన్నారు. ఈ మిషన్‌లో రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, ఎంపీలు, ఉక్కు మంత్రిత్వ శాఖ, ప్లాంట్ ఉన్నతాధికారులు ఉండి మిషన్ పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 3ఏళ్లుగా కార్మికులు, ప్రజల పోరాటంతో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిందని, నేడు దీన్ని కాపాడాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. కేంద్రంలో కీలక స్థానంలో చంద్రబాబు ఉన్నారని మద్దతు ఉపసంహరిస్తే కేంద్రం పడిపోతుందని వివిఎస్సార్ గుర్తుచేశారు. ప్లాంట్‌పై మోడీ చేస్తోన్న కుట్రలను గతంలో జగన్ నేడు చంద్రబాబు అడ్డుకోలేకపోవడాన్ని తప్పుపట్టారు. కూటమి ప్రభుత్వం పెట్టుబడులు, రాయితీలు ఇప్పించడంలోనూ, గనుల కేటాయించడం లోనూ, సెయిల్‌లో విలీనం చేయడంలోనూ ఎందుకు కేంద్రంపై ఒత్తిడి తేవడం లేదని వివిఎస్సార్ ఎద్దేవా చేశారు. కేంద్ర చర్యలనువామపక్షపార్టీలను, కార్మిక, ప్రజాసంఘాలను కలుపు కొని సిపిఎం ప్లాంట్‌రక్షణకోసం పోరాడుతుందని హెచ్చరించారు. ఇట్లుఎం. జగ్గు నాయుడు కార్యదర్శిజి

# వైద్య ఆరోగ్య టాస్క్ ఫోర్స్ టీం సబ్ సెంటర్ గాలివీడు

గాలివీడు రాయచోటి నియోజకవర్గం జన సముద్రం న్యూస్ సెప్టెంబర్, 21



అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం టాస్కోర్స్ టీం ఈరోజు గాలివీడు 1 సబ్ సెంటర్ ను సందర్శించి ఆరోగ్య సేవలకు సంబం ఆధించిన రికార్డులను పరిశీలించారు. గర్భవతి, బాలింతలకు ఆరోగ్య ఉప కేంద్రంలో ఏఎన్ఎం మరియు హెల్త్ ప్రొవైడర్ అందించిన సేవలు వాటిని ఆన్లైన్లో అప్లోడ్ చేసినది లేనిది తనిఖీ చేశారు మరియు గర్భవతులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి వారు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి మరియు ఇతర ఆరోగ్య సేవలు గురించి అవగాహన కల్పించారు. స్థానిక జడ్పీ ఉర్దూ హైస్కూల్లోని 30 మంది బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆరోగ్యం గురించి పోషకాహారం గురించి వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఆకుకూరలు గుడ్లు, పాలు, పండ్లు, బాగా తీసుకోవాలని జంక్ ఫుడ్స్ మానుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాటిస్టికల్ అధికారి ఓబుల్ రెడ్డి , డి పి ఓ మునీశ్వర్ హెల్త్ ఎడ్యుకేటర్ బలరామరాజు, పి హెచ్ ఎన్ సాలమ్మ ఏ ఎన్ ఎం సుశీల, ఎం ఎల్ హెచ్ పి షాహినా ,ఆశా కార్యకర్తలు సుప్రజా, పరమేశ్వరి, సుల్తాన్ బి పాల్గొన్నారు.

# పట్టణంలోని అన్నీ వార్డులలో పారిశుద్ధ్య పనులు



జనసముద్రం న్యూస్ మాచర్ల సెప్టెంబర్ 21.
మాచర్ల పట్టణంలోని అన్నీ వార్డులలో చెత్త చెదారం ఎక్కడా లేకుండా చేసేందుకు తన వంతు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అన్నీ వార్డులలో పారిశుద్ధ్య కార్మికులతో ఎప్పటికప్పుడు చెత్త, మురుగు తొలగించటం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రధాన వీధుల్లో రాత్రి వేళల్లో తెల్లవారుఝామున ఊడ్చిస్తున్నామన్నారు. మురుగు కాల్వలలోనూ చెత్తను తొలగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ చెత్తను చెత్తబుట్టలలో వేయాలన్నారు. ఆహార వ్యర్థాలు, షాపుల వారు తమ షాపుల వద్దనున్న చెత్తను చెత్తబుట్టలలో వేయటం వలన తోటి ప్రజలు అనారోగ్యానికిగురికాకుండాఉండేందుకుసహకరించినవారవుతారన్నారు. రోడ్ల పై ఉమ్మివేయటం, కిళ్ళీలు నమిలి ఊయటం,ఇతర చెత్తను, వ్యర్థాలను రోడ్ల పై వేయకుండా చెత్తబుట్టలలో వేసి మున్సిపాలిటీకి సహకరించాలన్నారు.

# ఆలోచింపజేసిన ఒక్క నిమిషం ఆలోచించండి



జనసముద్రం న్యూస్,
అచ్యుతాపురం,ఉమ్మడి విశాఖాజిల్లా,సెప్టెంబర్21
రహదారి భద్రత పై నవరస థియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ ప్రదర్శించిన ఒక్క నిమిషం ఆలోచించండి వీధి నాటిక ఆకట్టుకుంది. రహదారి భద్రతా వారోత్సవాలు సందర్భంగా అచ్చుతాపురం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ టెర్మినల్ ప్రాంగణంలో నవరస థియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం ప్రదర్శించిన ఒక్కనిమిషంఆలోచించండి వీధి నాటిక ఆలోచింపజేసింది. వీధి నాటిక ప్రదర్శన కు ముందు కళాకారులు ప్రదర్శించినస్కిట్లుప్రేక్షకులనుఅమితంగా ఆకట్టుకున్నాయి, నవరస థియేటర్ కళాకారులు పి.వీ. రమణమూర్తి, హేమ, నాగనబోయిన నాగేశ్వరరావు, ఇమంది ఈశ్వర రావు, కన్నబాబు. మహేంద్ర, శ్రీనివాస్ అద్భుతమైన ప్రదర్శనతో అందర్నీ ఆకట్టుకున్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఉన్నత అధికారులు సహ ఉద్యోగులు. సిబ్బంది ఎంతో ఉత్సాహంగా కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా డి. జి. యం. ప్రసాద్, సేఫ్టి ఆఫీసర్ రవి ఈ కార్యక్రమంలో పాల్గొని కళాకారులను అభినందించారు.

# తిరుపతి లడ్డూలో కల్తీకి పాల్పడడం దుర్మార్గం: కంభంపాటి



జనసముద్రం న్యూస్ మాచర్ల. సెప్టెంబర్ 21.
పవిత్రమైన తిరుమల తిరుపతి లడ్డూలను చేపనూనె జంతు కొవ్వులతో కల్తీ చేసి కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీయడం దుర్మార్గమని ఆర్యవైశ్య యువనాయకులు కంభంపాటి అనిల్ కుమార్ అన్నారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ.. కేవలం ధనార్జన కోసం గత పాలకులు ఇంతటి నీచమైన పనికి దిగజారటం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతటి పాపానికి ఒడిగట్టిన వారికి ఏ శిక్ష విధించినా తక్కువేనని ఆవేదన వ్యక్తం చేశారు

# పౌష్టికాహార మహెూత్సవం





దొనకొండ సెప్టెంబర్ 21 జనసముద్రం :దొనకొండ మండలంలో బాధాపురం-1 మరియు బాధాపురం-2 అంగన్వాడిసెంటర్ లో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభాషిని ఆద్వర్యంలో పౌష్టికాహార మహెూత్సవ కార్యక్రమం నిర్వహించడంజరిగింది.ఐసిడిఎస్సూపర్వైజర్డి.సుభాషిని మాట్లాడుతూ
గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని చెప్పారు తద్వారా పిల్లలు ఆరోగ్యకరంగా పుడతారని స్థానికంగా దొరికే మునగాకులో ఎక్కువ పోషక విలువలు ఉంటాయని తెలియపరిచారు అన్ని పోషక విలువలు కలిగిన పిండి మరియు గుడ్లు, ఆకుకూరలు, పాలు, రాగులు, సొద్దులు, పౌష్టికాహారాలు కలిగిన ఆహారం తీసుకోవడం వలన మంచి ఆరోగ్యం కలుగుతుందని తెలిపారు
అనంతరం ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ విన్యాసమ్మ, ఎమ్మెల్ హెచ్ పి రూతు, ఏఎన్ఎం ఇందిరా దేవి, అంగన్వాడి కార్యకర్తలు డిఎల్. నర్సమ్మ, బి. కుమారి మరియు ఆయలు ఆశ వర్కర్ మరియు గర్భిణీలు బాలింతలు గ్రామ ప్రజలు పాల్గొని ర్యాలీ నిర్వహించడం జరిగింది

# ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభాషిని ఆధ్వర్యంలో పౌష్టిక ఆహార మహెూత్సవ కార్యక్రమం





జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి
స్థానిక దొనకొండ మండలంలోని బాధాపురం అంగన్వాడి సెంటర్లలో పౌష్టికాహార మహెూత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐసిడిఎస్ సూపర్వైజర్ డి. సుభాషిని మాట్లాడుతూ. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడం వలన పిల్లలు ఆరోగ్యంగా పుడతారని అదేవిధంగా స్థానికంగా దొరికే మునగ ఆకు తీసుకోవడం వలన ఎక్కువ పోసుక విలువలు ఉంటాయని ఆమె తెలియజేశారు. అన్ని పోషిక విలువలు కలిగిన పిండి మరియు గుడ్లు. ఆకుకూరలు. పాలు. పౌష్టిక ఆహారాలు కలిగిన ఆహారం తీసుకోవడం వలన మంచి ఆరోగ్యం కలుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ విన్యాసమ్మ. పి. రూతు. ఏఎన్ఎం. ఇందిరా దేవి. అంగన్వాడి కార్యకర్తలు. మరియు ఆశ వర్కర్లు . గర్భిణీలు. బాలింతలు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# సీనియర్ జర్నలిస్ట్ కు అంతర్జాతీయ శాంతి దినోత్సవ సన్మానం



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 21 ( పామిడి )
పామిడి పట్టణం లో అంతర్జాతీయ శాంతి దినోత్సవాన్ని, పురస్కరించుకొని కవి, మరియు ఆలయాల సేవకుడు, సీనియర్ జర్నలిస్ట్, శాంతి కోరువ్యక్తి, వివిధ అంశాల సేవకుడు, ఆయునటు వంటి కె. నారాయణ మూర్తి ని గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తన సిబ్బంది తో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన చేసిన సేవలను, కొని యాడారు. ఆయన నిండు ఆరోగ్యం తో సుఖ సంతోషాలతో, జీవించాలని ప్రభుత్వ అధికారులు ఆకాంక్ష తెలిపారు.

# నివాళ్లుఅర్పించిన ఏ డి సి సి బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరా



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 21 ( పామిడి రూరల్ )
అనంతపురం జిల్లా, పామిడి మండలం, కట్టకింద పల్లి గ్రామనికి చెందిన లక్ష్మన్న వదిన అంజినమ్మ మరణించడం. జరిగింది. విషయం తెలుసుకున్న,ఏడి సి సి బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరాంజనేయులు వారి ఇంటి దగ్గరకి వెళ్లి మరణించిన అంజినమ్మ, భౌతికకయానికి నివాళుల్లుర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.


# దర్భగూడెం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం' :జనసేన మండల ప్రెసిడెంట్ రాము





జీలుగుమిల్లి సెప్టెంబర్ నెల 21 జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జీలుగుమిల్లి మండల జనసేన ప్రెసిడెంట్ పసుపులేటి రాము అన్నారు. 'ఇది మంచి ప్రభుత్వం' అనే కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. మండలంలోని దర్భగూడెం గ్రామంలో నిర్వహించారు. రాము మాట్లాడుతూ చంద్రబాబు వందరోజుల పాలనలో పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు తదితర కార్యక్రమాలు చేపట్టడంతో ప్రజలే ఇది మంచి ప్రభుత్వం అంటున్నారని అన్నారు. చేసిన పనులను, చేయాల్సిన పనులను ప్రజలవద్దకే వెళ్లి చేస్తున్నామన్నారు. మంచి పనులు చేసిన చంద్రబాబు గురించి ప్రజల్లోకి తీసుకుపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మన సాంబశివరావు ,కొర్స దుర్గారావు ,అలవాల గంగిరెడ్డి బుడిపుటి చిరంజీవి ,పద్దం వెంకటకృష్ణ కొప్పుల నాగయ్య, చిలక పండు, పీతల వెంకటేశ్వరరావు, కొప్పుల నాగయ్య ఇంగిర్తి వెంకటేష్, కారం సుజాత , కె.దావీద్ రాజ్ కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.


# తిరుపతి లడ్డులో చేప కొవ్వును కలపడం దౌర్భాగ్యం





జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం
మండల రిపోర్టర్, ఈ.మనోహర్ , సెప్టెంబర్ 21,
ఏలూరు జిల్లా , కొయ్యలగూడెం మండలం , కన్నాపురం గ్రామంలో వినాయక గుడి సెంటర్లో గత వైసీపీ ప్రభుత్వం హయాంలో తిరుపతి లడ్డులో పంది కొవ్వు , చేప కొవ్వు కలిపి తిరుమల యొక్క పవిత్రతకు అపచారం కలగజేసినందుకు నిరసనగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి యొక్క దిష్టిబొమ్మను కూటమి పార్టీల ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు బొమ్మ. వెంకట రామ గంట్లయ్య ,ఎంపీటీసీలు షేక్.బాజీ , కాగితాల.గణపతి, మడకం.వెంకటేశ్వరావు, ముళ్ళపూడి.వెంకట కృష్ణారావు ,విస్సాకోటి. మంజునాథ, మట్టే శ్రీను, భోగిశెట్టి రాఘవ ,సత్యం.గణేష్ చాపల.చిన్నబాబు, మరియు తెలుగుదేశం పార్టీ , జనసేన , బిజెపి , నాయకులు శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాహితీ యుగ కర్త గురజాడ




జనసముద్రం న్యూస్,21సెప్టెంబర్,అనంతపురం.
తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన సాహితీ యుగకర్త గురజాడ వెంకట అప్పారావు. సమాజం చేత తాను ప్రభావితులై తన రచనల ద్వారా సమాజాన్ని చైతన్యపరిచిన గొప్ప ప్రతిభాశీలి గురజాడ అప్పారావు . సాంఘిక దురాచారాల గాఢాంధకారంలో నిద్రపోతున్న యావత్ జాతిని మేలుకొని సంస్కర్త గురజాడ అప్పారావు అని వక్తలు కొనియాడారు. గురజాడ అప్పారావు 162 వ జయంతి సందర్భంగా స్థానిక విశాలాంధ్రలో మహాకవి గుర్రం జాషువా సాహిత్య పీఠం మరియు తెలుగు వెలుగు సాహితీ సేవా సంస్థ ఆధ్వర్యంలో గురజాడ వెంకట అప్పారావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో అకడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ నానీల నాగేంద్ర ప్రసంగిస్తూ, కన్యాశుల్కం నాటకం , దిద్దుబాటు, సంస్కర్త హృదయం, మీ పేరేమిటి లాంటి అనేక రచనల ద్వారా సమాజాన్ని జాగృత పరచిన మహాకవి గురజాడ అప్పారావు అని కొనియాడారు. తెలుగు వెలుగు వ్యవస్థాపక అధ్యక్షులు టివి రెడ్డి ప్రసంగిస్తూ ముత్యాలసరములు అనే కొత్త చందస్సును తెలుగు సాహిత్యానికి అందించిన ఆధునిక యుగకర్త గురజాడ అని కొనియాడారు. కార్యక్రమంలో విశాలాంధ్ర సిబ్బంది పాటిల్ హరీష్, చెట్ల ప్రవీణ్, సి ఎన్ శ్రీనివాసులు, విజయ భాస్కర్ రెడ్డి,పరమేశ్వర రావు, హనుమంతు, సాయి,శ్రీవాణి, తదితరులు హాజరై గురజాడ అప్పారావు గారి సాహిత్యాన్ని కొనియాడారు.

# ఏడుగురాళ్లపల్లి ప్రాజెక్ట్ సెక్టార్ లో పోషణ మహెూత్సవం



జనసముద్రంన్యూస్ చింతూరు సెప్టెంబర్ 21: చింతూరు ప్రాజెక్ట్ ఏడుగురాళ్లపల్లి సెక్టర్ పరిధిలో పోషణ మహెూత్సవం బొడ్డుగూడెం అంగనవాడి సెంటర్ నందు నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్య అతిథిగా సెక్టర్ సూపర్వైజర్ హాజరయ్యారు.
పౌష్టికారమాసోత్సవం ఎందుకు జరుపుకోవాలి ప్రతి గర్భవతి బాలింత తప్పకుండ పౌష్టికాహారం తీసుకోవాలి. ఐసిడిఎస్ లో ఇచ్చే పాలు, గుడ్డు ప్రతిది మీరే తీసుకోవాలి. దీనివలన రక్తహీనత నుండి బయటపడతాం కిశోరి బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలి.ప్రస్తుత పరిస్థితులు బాగా లేవు కనుక మీరు క్రమశిక్షణగా నడుచుకోవాలి అని చెప్పారు.సచివాలయం మహిళా పోలీస్ మాట్లాడుతూ మన ప్రాంతాల్లో ఎక్కువగా బాల్యవివాహాలు జరుగుతున్నాయి వాటిని అరికట్టే బాధ్యత మన అందరి మీద ఉంది.మన ప్రాంతంలో ఇలాంటివి తెలిసిన వెంటనే తెలియజేయాలని చెప్పారు అలాగే వివాహ వయసు వచ్చిన తరువాతనే పెళ్లి చేసుకోవాలని సూచించారు.ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజు మాట్లాడుతూ అంగన్వాడిలో అందించే పౌష్టికాహారం లబ్ధిదారులు మాత్రమే తీసుకోవాలని ఇంట్లో ఉన్న వారికి ఎవరికీ పెట్టకూడదని ప్రతినెల ఎత్తు బరువు హిమోగ్లోబిన్ పరీక్ష చేయించుకోవాలని ఏఎన్ఎం అందించే టాబ్లెట్స్ తప్పకుండ వేసుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో సెక్టర్ సూపర్వైజర్, మహిళపోలీస్ అశ్వని బ్లాక్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజు సెక్టార్ అంగనవాడి టీచర్స్,ఆశ వర్కర్ శ్రీదేవి గర్భవత్తులు బాలింతలు పాల్గొన్నారు.

# పామిడి లో ఘనంగా, ఇది మంచి ప్రభుత్వం, కార్యక్రమం

**పాల్గొన్న గుంతకల్లు టి డి పి యమ్ యల్ ఏ గుమ్మనూరు జయరాం,మరియు యన్ డి ఏ కూటమి నాయకులు**




జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 21 ( పామిడి )
అనంతపురం జిల్లా, పామిడి పట్టణం, గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు, గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు పామిడి ఇంచార్జ్, గుమ్మనూరు ఈశ్వర్ మరియు పామిడి పట్టణ అధికారులు యన్ డి ఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజులు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం. పామిడి పట్టణం నందు 20వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే అంటూ ఈరోజు కూటమి ప్రభుత్వం 100 రోజులలో సాధించిన విజయాలపై ప్రభుత్వం 100 రోజుల్లో చేసిన మంచిని గురించి పామిడి పట్టణ ప్రజలకు ప్రతి విషయాన్ని వివరిస్తూ,కొనియాడారు.నిరుద్యోగులకు, మెగా డిఎస్సీ, అన్న కాంటీన్లు, పింఛన్ల పెంపు, లాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు , 1వ తేదీనే పింఛన్లు మరియు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, అందజేత, వరదలలో దెబ్బతిన్న వారికి వారి ఆశలకు అగుణంగా పాకేజీ ఇవ్వడం. వంటివి చేశారు. త్వరలో ఒక్కొక్క హామీ అమలు దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. దీపావళికి హామీ ఇచ్చిన ఉచిత గ్యాస్ సిలిండర్, పథకాన్ని ప్రారభిస్తారు. ప్రజల ఆకాంక్ష లకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. సంక్షోభం లోను సంక్షేమం సాధించి మొదటి 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం, అని ప్రజలచేత అనిపించుకునేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది. అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ కార్మికులకి పని ముట్లు అందచేశారు. ఈ కార్యక్రమం లో పామిడి పట్టణం లో ఉన్న టీడీపీ,నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ గౌసేపీరా, ముసల్ రెడ్డి, ఆర్ ఆర్ రమేష్, బొమ్మ మోహన్, కత్రిమల ప్రభాకర్, మాజీ ఎంపీపీ నారాయణస్వామి, జనసేన అధ్యక్షుడు ధనుంజయ, ప్రధాన కార్యదర్శి షేక్షావలి, కె. రాజు, నక్కల రామాంజి, వడ్డే రాము మరియు బీజేపీ నాయకులు రాజశేఖర్ గౌడ్, పూజారి లక్ష్మీదేవి, అంజి నాయక్, ముఖ్యనాయకులు, కార్యకర్తలు మరియు ఎన్ డి ఎ కూటమి సభ్యులు,ఈ కార్యక్రమం లో పామిడి పట్టణ టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు మరియు ఎన్ డి ఎ కూటమి సభ్యులు, సచివాలయ సిబ్బంది, తో పాటు ప్రభుత్వ సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావుని మర్యాద పూర్వకంగా కలిసిన. ది గోకవరం ప్రెస్ క్లబ్ సభ్యులు.

గోకవరం జనసముద్రం సెప్టెంబర్ 21: విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ను ది గోకవరం ప్రెస్ క్లబ్ సభ్యులు శుక్రవారం స్థానిక తంటికొండ రోడ్ లోని సీఎండీ కేఎస్ పీవీ లేఅవుట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కంబాల శ్రీనివాస రావు గత నెల 26న అమెరికా వెళ్లారు. అక్కడ పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి స్వదేశమైనగోకవరం గ్రామానికి వచ్చిన సందర్భంగా ఆయనను గోకవరం ప్రెస్ క్లబ్ సభ్యులు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ నేను అమెరికా నుంచి స్వదేశానికి వచ్చినా సందర్భంగా తనకు ఘనంగా స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి పేరు,



పేరు కృతజ్ఞతలు తెలిపారు. తను అమెరికా వెళ్లడానికి రెండు ముఖ్య కారణాలు ఉన్నాయన్నారు. మా చిన్న కూతురు గృహ ప్రవేశం, అలాగే సీఎండీ కేఎస్ పీవీ ఫిన్స్ రియల్ ఎస్టేట్ సంస్థను అమెరికాలో కూడా విస్తరించడానికి సన్నాహాలు చేస్తున్నానని, దీనిలో భాగంగా అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపార నిమిత్తం ప్రముఖ లాయర్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఫార్మాసిటికల్ లో పెట్టుబడులు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. పాత్రికేయ మిత్రులకు ఎల్లప్పుడు తన వంతుసహాయసహకారాలుఅందిస్తాననివెల్లడించారు. అందరూ కలిసికట్టుగా మంచి పనులు చేస్తూ,మన గ్రామం, అలాగే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధ రావు శర్మ, పలు పత్రికా, మీడియా, విలేకరులు పాల్గొన్నారు..

## విజయవాడ వరద బాతులు సహాయంగా రాజు కుంట యువకులు

చిట్వేలి జనసముద్రం సెప్టెంబర్ 21 అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం పరోపకారానికి ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడంలో ఎప్పుడూ కూడా ఆ గ్రామ యువకులు ముందంజలో ఉంటారు విజయవాడలో జరిగిన విలయతాండవాన్ని చూసి చలించి పోయిన అక్కడ యువకులు ప్రతినిధులు అందరూ కలిసి దాదాపు 70 వేల రూపాయలకు సంబంధించిన సామాగ్రి తీసుకువెళ్లి విజయవాడలోని విలయ తాండ వారికి గురైన ప్రదేశంలోని పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయడం చాలా గొప్ప విషయమని చెప్పవచ్చు కష్టాలలో ఉన్న వారికి సహాయం చేయడంలో ఉన్న తృప్తిలక్షలకోట్లు ఇచ్చినా రాదని రాజుగుంటవాసులు తెలియజేస్తుంటారు అందుకు తమకు తోచిన విధంగా యువత అందరూ కలిసి ఇలాంటి పని చేసామనివారు తెలియజేయడం జరిగింది

రాజగుంట యువత మాట్లాడుతూ తోటి మనుషులతో ప్రత్యేకంగా తెలుగువారు కష్టాలలో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరూ సహాయం చేయాలి అని వారు విజ్ఞప్తి చేశారువిజయవాడ వరదలు కారణంగా



ముంపునకు గురిట్కన వాంబే కాలనీ లోని జెడిఎం ఎంసి ఎలిమెంటరీ స్కూల్450 మంది పిల్లలకి గాను 65000 రూపాయల విలువగల 3300 నోట్ పుస్తకాలు, పిల్లలకి కావాల్సిన పెన్నులు, పెన్సీలు మరియు మిగిలిన వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. అలాగే అదే ప్రాంగణం లో ఉన్న అంగన్వాడీ స్కూల్ లో 5000 విలువగల వస్తువులు ఇవ్వడం జరిగింది. స్కూల్ పిల్లలు మరియు యాజమాన్యం రాజుగుంట గ్రామ ప్రజలకి కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే నిర్మలా శిశు భవన్ అనే చిన్న పిల్లల వికలాంగుల ఆశ్రమం లో 5000 రూపాయల గల అవసరమైన వస్తువులు ఇవ్వడం జరిగింది.

స్కూల్ కార్యక్రమంలో విజయవాడ మండల విద్య శాఖ అధికారి వేంకటేశ్వర రావు గారు, రాజుకుంట గ్రామ యువకులునానబాల సురేంద్ర, పవన్,సాయి కిరణ్, నరేష్,దిలీప్ మరియు స్నేహితులు.

ఉపాధ్యాయులు,విద్యార్థులు,అంగన్వాడీఉపాధ్యాయు రాలు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి శిరీష గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి





మునగాల మండల ప్రతినిధి సెప్టెంబర్ 21 జనసముద్రం న్యూస్ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి శ్రీమతి డి శిరీష ఉప ముఖ్య కార్యనిర్వాహణ అధికారి జిల్లా పరిషత్ సూర్యాపేట గారు విజయరామపురం గ్రామంలో ర్యాలీలో పాల్గొని పర్యటించి పారిశుద్ధ్యము పై సమీక్షించి ఇంటి ఇంటింటి చెత్త కలెక్షన్ లో తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానం ఇంటింటి వద్దనే పూర్తి చేయాలని సాగరేషన్ షెడ్డులో సక్రమమైన పద్ధతిలో చెత్త వేరు చేయాలని కంపోస్ట్ చేయాల్సిందిగా ఆదేశించినారు గ్రామంలో ప్రజల ఆరోగ్య పరిస్థితిని జ్వరాలపై ఏఎన్ఎంతో వివరాలు అడిగి తెలుసుకున్నారు అపరిశుభ్రంగా ఉన్న చో క్రమశిక్షణ చర్యలు గైకొనబడునని గ్రామపంచాయతీ కార్యదర్శి కి తెలిపారు మరియు రేపాల గ్రామపంచాయతీలో ఎస్సీ కాలనీ మంచినీటి ట్యాంకుల్ని చుట్టూ పరిసర ప్రాంతాన్ని శుభ్రం చేయించినారు పనిచేయని సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తపరిచినారు అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ పంచాయతీ రికార్డుల్ని పూర్తిస్థాయిలో సిద్ధం చేసి ఉంచాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించినారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్ అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి శైలజ పంచాయతీ కార్యదర్శులు సుధాకర్ మరియు బ్రహ్మారెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్లు ఏఎన్ఎంలు అంగన్వాడి టీచర్లు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## నరసరావుపేటలో కల్తీ ఫుడ్లను అరికట్టండి : సిపిఐ పార్టీ

- **జంతువుల నుండి వచ్చే కల్తీ నూనెలను బందు చేయండి**
- **బిర్యానీ పాయింట్ల పైన అధికారులు చర్యలు తీసుకోవాలి**
- **ఆర్వో ప్లాంట్ల పైన పట్నంలో విచ్చలవిడిగా యాసిడ్ కలిపి నీళ్లు అమ్ముతున్నారు**
- **ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వ్యాపారస్తులు పైన కఠిన చర్యలు తీసుకోవాలి**
- **కలెక్టర్ వెంటనే చొరవ చూపించాలి, ప్రజల ప్రాణాలను కాపాడాలి**
- **మున్సిపల్ అధికారులు నిమ్మక నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు**
- **సిపి ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తాం**

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 21, పల్నాడు జిల్లా,నర్సరావుపేట. పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జిల్లా సహాయ



కార్యదర్శి కాసా రాంబాబు, పట్టణ కార్యదర్శి వైదన వెంకట్ మాట్లాడుతూ నరసరావుపేటపట్నంలో విచ్చలవిడిగా జంతువులతో తయారైన నూనెతో పాటు బిర్యానీ పాయింట్ల పేరుతో ప్రజల ప్రాణాలు ,ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారని,ఏ మాత్రం అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదని కల్తీ మందులతో కల్తీ ఆహారంతో ప్రజలు విసిగిపోయారని అధికారులు చర్యలు తీసుకొని కల్తీ మందులను మరియు కల్తీ ఆహార పదార్థాలను నాసిరకం, క్వాలిటీ లేనివి ప్రజలకు అమ్మి వాళ్ళ ఆరోగ్యాలను చెడగొడుతున్నారని,

గ్రామీణ ప్రాంతాల్లో హాస్పటల్ పాలై ప్రజలు డబ్బులు కట్టుకోలేక నాన్న ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేని పక్షాన సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు అన్నారు.

## తెలంగాణలో మళ్లీ భారీ వర్షాలు.

జనసముద్రం న్యూస్ జమ్మికుంట (టౌన్) ప్రతినిధి: 21 సెప్టెంబర్

తెలంగాణ రాష్ట్రం లో మళ్లీ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

రేపు ఉదయం మొదలుకొని మరో రెండు రోజుల పాటు భారీ స్థాయిలో (అధిక మొత్తంలో) వర్షాలు కురిసే అవకాశాలు మెండుగా ఉన్నట్లు సమాచారం. గంటకు 30-40కి.మీ. వేగంతో ఈదురు గాలులు వీస్తాయని ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

కొన్ని చోట్ల ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.



అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటికి రావాలని ఆయా జిల్లాల్లోని అధికారులు తగు విధంగా



సూచనలు జారీ చేయడం జరిగింది.

## ఊరు వాడ అందరి నోట మంచి ప్రభుత్వం







లక్కిరెడ్డి పల్లె రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 21

కూటమి ప్రభుత్వం ఏర్పడి వందరోజులైన కారణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర రవాణా శాఖ,యువజనక్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లి మండలంలో కూటమి నాయకులు మంచి ప్రభుత్వం అనే కరపత్రాన్ని పల్లెలు,గ్రామాలు,మండలం,లలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాన్ని పంచుతూ ఈ వంద రోజుల్లో ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరిస్తున్నారు సమస్యల ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని ప్రజలను వారి ఇంటి వద్దకు వెళ్లి కోరుచున్నారు మెగా డీఎస్సీ, అవ్వ తాతలకు 4000 పెన్షన్,వికలాంగులకు 6000 పెన్షన్, ల్యాండు టైటిలింగ్ యాక్ట్ చట్టం రద్దు,, వరద బాధితులకు సహాయం,ఉద్యోగులకు ఒకటో తేదీన జీతం, దీపావళి నుండి ఉచిత సిలిండర్లు ఇలా ఎన్నో పథకాలు ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తోందని అందువల్ల ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలకు చెప్తున్నారు

ఈ కార్యక్రమంలో అనంతపురం గ్రామంలో మాజీ ఎంపీటీసీ మదన్మోహన్, డీలర్ గురుస్వామి, మోడల్ స్కూల్ వైస్ చైర్మన్ చలపతి, మద్ది రేవుల గ్రామంలో ముమ్మిరెడ్డి బాబురెడ్డి, బాలకృష్ణ, సోమశేఖర్, లక్కిరెడ్డిపల్లి లో రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ కార్యదర్శి షఫీ నాయక్, కావలి ఆంజనేయులు, బిజెపి రాజు, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు

## క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభించిన చిర్రి బాలరాజు





జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 21

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామం లో స్కూల్ మరియు కాలేజ్ నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా( SGFI) పోలవరం నియోజవర్గ స్థాయి క్రీడా పోటీలు మరియు సెలెక్షన్స్ కార్యక్రమాన్ని నేడు పోలవరం శాసనసభ్యులు శ్రీ చిర్రి బాలరాజు చేతుల మీదుగా ప్రారంభించారు..

- కోకో, కబాడీ, వాలీబాల్, షటిల్, చెస్, బ్యాడ్మింటన్ మరియు అథ్లెటిక్స్ క్రీడలను ప్రారంభించడం జరిగింది...

- ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము సిబ్బంది, పీడీలు మరియు పిఈటిలు హాజరవడం జరిగింది..

## టైలర్ ఉద్యోగాల కొరకు సంప్రదించండి







రైల్వే కోడూర్ జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 21. ముక్కవారి పల్లి, కెనరా బ్యాంక్, టిటిడి కళ్యాణమండపం, సమీపములో ప్రారంభించబోవు జీవనజ్యోతి ఆనంద నిలయం సేవా ట్రస్ట్, మహిళా శక్తి ఆర్గనైజేషన్ సేవా ట్రస్ట్, ఉమెన్స్ త్రైవ్ ఏ.పీ ఫౌండేషన్ సేవా ట్రస్ట్, ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ సేవా ట్రస్ట్ మరియు ఏపీపిటిడిడిఇఏ అనుబంధంతో ప్రారంభించబోవు చాముండేశ్వరి దేవి టైలరింగ్ సెంటర్ నందు ఉద్యోగులుగా పనిచేయుటకు స్త్రీలు20 మంది పురుషులు 10 మంది టైలర్ ఉద్యోగాలకు అవకాశం ఉన్నదని 22-09-2024 ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రత్యేక ప్రాక్టికల్ బట్టలకుట్టు ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయుటకు అర్హులకు స్టిచ్చింగ్ పైన మంచి అవగాహన ఉన్నవారికి చదువుతో నిమిత్తం లేకుండా కుట్టు మిషన్ ద్వారా కుట్టుట బట్టలు నాణ్యతగా కుట్టుట వచ్చిన వారికి మంచి అవకాశం కలదని అన్ని ప్రాంతాల వారు హాజరు కావచ్చని జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగ అవకాశంకోసంఎదురుచూస్తున్నవారు సంప్రదించవలసిన ఫోన్‌నెంబర్లు9014184279,9703105755, 8501005384, 9440883354,

## శ్రీ రిషి ఈఎం యుపి స్కూల్ నందు అంతర్జాతీయ శాంతి దినోత్సవం.





రైల్వే కోడూర్ జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 21. ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా కల్వకోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం వారి పల్లి గ్రామంలోని శ్రీ రిషి ఈఎం యూపీ స్కూల్ ఓబులవారిపల్లె నందు అంతర్జాతీయ శాంతి దినోత్సవం జరుపుకోవడం జరిగినది. కరస్పాండెంట్ యువరాజ మాట్లాడుతూ అంతర్జాతీయ శాంతి దినోత్సవం లేదా ప్రపంచ శాంతి దినోత్సవం ఏటా సెప్టెంబర్ 21వ తేదీన జరుపుకుంటాం అని విద్యార్థులకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఐక్యరాజ్యసమితి చొరవ తీసుకొని ప్రారంభించింది. ప్రపంచంలో యుద్ధాలు హింస లేకుండా ఉండేందుకు ఫలు అవగాహన కార్యక్రమాలను ప్రపంచ దేశాలు ఈ రోజున నిర్వహిస్తారు. శాంతి తో కూడిన జీవితాన్ని ప్రతి ఒక్కరూ పొందాలని మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఉంది అంతేకాదు యుద్ధభూమిలో నివసిస్తున్న ప్రజలు నిత్యం భయంతో గడుపుతున్నారు. అలాంటి వారికి శాంతి గురించి తెలపడం శాంతియుత జీవితం గురించి చెప్పడం ఎంతో అవసరం అందుకే సెప్టెంబర్ 21వ తేదీన అంతర్జాతీయ శాంతి దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది. హెచ్ఎం దామోదరవల్లి మాట్లాడుతూ శాంతి దినోత్సవం గురించి అందరికీ విద్యార్థులకు తెలియజేసి వారి శాంతియుతంగా ఏ విధంగా ఉండాలో తెలియజేస్తూ వారి దగ్గర శాంతిని చూపిస్తున్నటువంటి డ్రాయింగ్ బొమ్మలను వేపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.

# కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో తప్పా



జనసముద్రం న్యూస్, గాలివీడు మండల రిపోర్టర్, పల్లా వెంకటరమణ, సెప్టెంబర్ 21 :
శ్రీ వేంకటేశ్వర స్వామి అంటే కొన్ని కోట్ల మంది ప్రపంచం నలుమూలల నుండి వచ్చి మరీ మొక్కులు తీర్చుకుంటారు. తిరుమల లడ్డు అంటే ఇష్టపడని వారు అసలు ఉండరు. తిరుమలకు వెళ్ళాము అంటే ముందు అడిగేది మహాప్రసాదం తిరుమల లడ్డు ఇవ్వండి అని. అంటే సాక్షాత్తు దేవుడి ఆశీర్వాదంగా భావిస్తారు. అలాంటి లడ్డు అపవిత్రం అయింది అని అంటే ఎవరు అయినా వదిలే ప్రసక్తే లేదు.
రాజకీయాలకు అతీతంగా స్వతంత్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరగాలి, సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ సంస్థలతో దర్యాప్తు చెపించాల్సిన అవసరం ఖచ్చితంగా ఉంది.
తప్పు జరిగి ఉంటే ఎంక్వైరీ చేయాలి. నిజం ప్రజల ముందు ఉంచాలి.
అది ఎవడు తప్పు చేసినా దేవుడి పవిత్రత కాపాడటం కోసం మాత్రమే పనిచేసే హిందూ సంస్థలు అన్ని కలసి ముందుకు రావాలి, ప్రతీ హిందువు వారితో కలిసి విచారణ చేయాలి అని కేంద్రాన్ని డిమాండ్ చేయాలి.
ఒకవేళ తప్పుడు ఆరోపణలు చేస్తుంటే చేసున్న వాళ్లకు శిక్ష పడాలి.
లేదా నెయ్యిలో కొవ్వు కలిపి లాభం పొందిన ద్రోహి నీ ప్రజల ముందు నిలబెట్టాలి.
వాడు ద్రోహి మాత్రమే ఏ పార్టీ అయితే ఏమీ తప్పుడు వాళ్ళకి శిక్ష పడాలి- వేణుగోపాల్, భజరంగ్ దళ్ అన్నమయ్య జిల్లా సహ-సంయోజక- వెంకట రమణ కోనంపేట, రాయచోటి ప్రఖండ కార్యదర్శి, భజరంగ్ దళ్ - అన్నమయ్య జిల్లా విశ్వహిందూ పరిషత్ & భజరంగ్ దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు సహాయం చేసిన బుట్టాయిగూడెం మండలం పాస్టర్స్



జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 21 , ఏలూరు జిల్లా, పోలవరం నియోజవర్గం , వేలేరుపాడు మండలం , ఊటగుంపు గ్రామంలో (పెద్ద వాగు ప్రాజెక్ట్) ముంపు ప్రాంత సహాయర్థం బుట్టాయిగూడెం మండలం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఈ రోజు ఊటగుంపు గ్రామమునకు వెళ్లి అక్కడ ఉన్న వరద బాధితులకు నిత్యవసర వస్తువులు బియ్యం , కూరగాయలు, కిరాణా సరుకులు,దుప్పట్లు బట్టలు , వాటర్ ప్యాకెట్లను సుమారు ఒక్కొక్కరికి2500/చొప్పున100కుటుంబాలకుఅందజేశారు. ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పి దావీదు ఉపాధ్యక్షులు యోసేపు , కార్యదర్శి, (కర్మెలు ఆత్మీయ సహవాసపు వ్యవస్థాపకులు) కొప్పుల. దానియేలు , ఉప కార్యదర్శి కుమార్ పాల్ , ఎం జోసఫ్, జాజిమల్లర్ , బషీర్ పాల్ , కూరం.ఏలియా , అలెగ్జాండర్ టీ.పాల్ మరియు వివిధ ప్రాంతాల్లో పరిచర్య చేస్తున్న పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల పట్టణ ప్రధాన కూడళ్లలో లో ట్రాఫిక్ అంతరాయం..

## పెరిగిన రోడ్డు ఆక్రమణలు



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 21, పల్నాడు జిల్లా, మాచర్ల.
పౌరుషాల పురిటిగడ్డ పల్నాడు జిల్లా లోని మాచర్ల పట్టణానికి ఒక ప్రత్యేకత ఉందనే చెప్పాలి. అది ట్రాఫిక్ విషయం లోనైతే ఇక చెప్పేకనే చెప్పాలి. మాచర్ల పట్టణంలోని పార్క్ సెంటర్ లో నిత్యం ట్రాఫిక్ ఉంటుంది. పరిసర ప్రాంతాల నుంచి వివిధ పనుల నిమిత్తం మాచర్ల వచ్చిన ప్రజలతో పార్క్ సెంటర్ లో నిత్యం ఏదో ఒక టైం లో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. అలాగే బ్రహ్మ నాయుడు కూరగాయల మార్కెట్ కి వెళ్లే దారిలో కూడా ఒక పక్క పండ్ల వ్యాపారుల తోపుడు బండ్ల తో , మరోపక్క కిరాణా షాపుల్లో కి వచ్చి వెళ్ళే జనాలతో ఇక్కడ కూడా ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. అయితే ట్రాఫిక్ పోలీసులు అక్కడకు చేరుకుని ట్రాఫిక్ ని క్లియర్ చేస్తారు. ఇక ప్రధాన రహదారి పై నిత్యం ఆవులు సంచరిస్తూ ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తుంటాయి. దీని పై మున్సిపాలిటీ వారు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నరసరావుపేట లో బిర్యాని హెూటల్ వారు కల్తీ నూనె వాడుతున్నారు : ఎమ్మెల్యే చదలవాడ



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 21, పల్నాడు జిల్లా, నర్సరావుపేట.
నర్సరావుపేట పట్టణంలోని బిర్యానీ హోటల్స్ పై ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు శనివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. పెద్ద పెద్ద బోర్డు పెట్టుకొని పట్టణం మొత్తం మీద 4 బిర్యాని సెంటర్లు కల్తీ నూనె తో పాటు ,కల్తీ చికెన్ తో బిర్యాని వండి ప్రజలకు అమ్ముతున్నారు. పేట ప్రజలు జాగ్రత్తగా ఉండండి. ఎక్కడ పడితే అక్కడ బిర్యాని తినవద్దు అని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు చెప్పటం పెను సంచలనం కలిగించింది.

# జైపూర్ సింగరేణి థర్మల్ ప్లాంట్ క్యాంటీన్లో అల్పాహారంలో పురుగులు

## పవర్ ప్లాంట్ ఉన్నత స్థాయి అధికారి గుప్పిట్లో క్యాంటీన్ నిర్వహణ



జనసముద్రం న్యూస్ జైపూర్:
జైపూర్ మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో గల క్యాంటీన్లో శనివారం ఉదయం అల్పాహారంలో పురుగులు రావడంతో కార్మికులు ఆందోళన చేయడం జరిగింది వివరాల్లోకెళ్తే సుమారుగా వేల సంఖ్యలో కార్మికులు పవర్ ప్లాంట్ లో విధులు నిర్వహిస్తున్నారు. కానీ సింగరేణి అధికారులు మరియు నిర్వహణ బాధ్యతలు చూస్తున్న పవర్ మేక్ కంపెనీ నిర్లక్ష్యం వల్ల కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కొందరు ఉన్నత స్థాయి అధికారులు వారి సంబంధికులకు క్యాంటీన్ నిర్వహణ బాధ్యతలను అప్పజెప్పడంతో నాసిరకమైన సరుకులతో క్యాంటీన్ నిర్వహిస్తున్నారు కాబట్టి ఇప్పటికైనా సింగరేణి అధికారులు పవర్ మేక్ అధికారులు దృష్టి సారించి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ నాయకులు పేరం రమేష్ ఆధ్వర్యంలో ప్లాంట్ అసిస్టెంట్ పర్సనల్ మేనేజర్ మోహన్ సింగ్ కువినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు తొగరి కృష్ణఎలుక రమేష్ తిరుపతిరెడ్డి రామగిరి మల్లేష్ జనం పెల్లి శ్రావణ్ మద్దుల రాజిరెడ్డి చిప్పకూర్తి లింగయ్య పత్తి నారాయణ గోనె నరేష్ గూడ మనోజ్ పాల్గొన్నారు

# ఆసియన్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపికైన బొమ్మనపల్లి యువకుడు

- దేశస్థాయిలో 30మందిలో తెలంగాణ తరపున రవికుమార్ ఎంపిక..
- హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు..





చిగురుమామిడి(జనసముద్రం న్యూస్ ప్రతినిధి):
ఆసియన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024 విద్యారంగంలో విశేష కృషి చేసినందుకు గాను కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన గంప రవికుమార్ ఎంపికయ్యారు.నవంబర్ 30న హర్యానాలో జరిగే ఈ కార్యక్రమంలో రవికుమార్ మాజీకేంద్ర మంత్రి మాణిశంకర్ ఐయర్ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు. దేశంలో 30మందికి అవార్డులను ప్రకటించగా అందులో రవికుమార్ తెలంగాణ రాష్ట్రం తరఫున ఎంపికయ్యారు.రవికుమార్ సిఏ విద్యను అభ్యసిస్తూనే 2014నుండి లెక్చరర్ స్థాయి నుండి హనుమకొండలోని శ్రీమేధావి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్నారు.రవికుమార్ పాఠశాల స్థాయిలో,రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్ లో ఉత్తమప్రతిభ కనబరిచారు.ఇన్సలబేర్గ్ ఇంటర్నేషనల్ సంస్థ ద్వారా అంతర్జాతీయ కామర్స్ కోర్స్ లపై అవగాహన కల్పిస్తూ రవికుమార్ తనదైనా ముద్ర వేశారు.అటు రాజకీయ రంగంలో చురుగ్గా పాల్గొంటున్నందుకు తెలంగాణ రాష్ట్రం నుండి రవికుమార్ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ తనకు ఈ అవార్డు రావడం గర్వకారణం అని,ఎంపిక చేసిన జ్యూరీ కమిటీ సభ్యులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గంప రవికుమార్ ఈ అవార్డుకు ఎంపిక కావడం పట్ల బొమ్మనపల్లి గ్రామ ప్రజలతో పాటు,మండల ప్రజలు,హన్మకొండ శ్రీ మేధావి జూనియర్ కళాశాల యాజమాన్యం,విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో మరెన్నో ఇలాంటి అవార్డులు పొందాలని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# పోలీసులే భాగస్వాములు అయితే బాధితులకి న్యాయం జరిగేనా ...?





జనసముద్రం జమ్మికుంట (టౌన్) : న్యూస్ ప్రతినిధి 21 సెప్టెంబర్
గత నెల ఆగస్టు 9 న ఒంటెల సుమ, ఒంటెల సత్యనారాయణ రెడ్డి, మహిళలు,పోలీసులు మరియు వారి అనుచరులు రమాదేవి ఇంటి పై దాడి చేసి కుటుంబం పై హత్యకు ప్రయత్నం చేయగా గాయాలతో బయటపడి ప్రాణాన్ని ఆరా చేతిలో పెట్టుకుని భయం గా బ్రతుకుతున్నారు. రమాదేవి ఇంట్లో చోరబడి చెట్లను నరికి వేస్తూ వస్తువులను ధ్వంసం చేస్తూ విలువైన వస్తువులను దస్తావేజులను పత్రాలనుఎత్తుకెళ్లినానా విధాలుగా దుర్భాషలాడుతూ వారి ఇంటి హద్దులను చెరిపి వేసి అనేక రకాలుగా దౌర్జన్యానికి పాల్పడి భయానికి గురి చేసిన వైనం పై కుటుంబసభ్యులు అదే రోజు స్థానిక ఏసీపి కి ఫిర్యాదు చేయగా, మరుసటి రోజు త్రీ టౌన్ ఎస్ హెచ్ ఓ జాన్ రెడ్డి, ఏసీపి నరేందర్ వారి సిబ్బందితో వచ్చి అన్ని ఆధారాలు స్వీకరించి నేటికీ ఎఫ్ఐర్ చేయకపోవడం అరెస్టు చేయకపోవడం గల కారణాలు ఏంటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రమాదేవి ఇంటి పై దాడిలో ప్రత్యక్షంగా పోలీసులు పాల్గొనడంతో ఫిర్యాదు చేసిన నేటికీ ఎలాంటి చర్యలు తీసుకపోకపోవడంతో అనేక అనుమానాలకు తావు ఇస్తుంది. భవిష్యత్తులో రమాదేవి కుటుంబ సభ్యులకు ఎలాంటి హాని జరిగిన ఎలాంటి నష్టం జరిగినదానికిఒంటెల సుమ,ఒంటెల సత్యనారాయణ రెడ్డి, మహిళలు పోలీసులు వారి అనుచరులు పూర్తి బాధ్యత అని ప్రజలు ప్రజాసంఘాలు అభిప్రాయ పడుతున్నాయి. వెంటనే ఆగస్టు 9న రమాదేవి ఇంటి పై పాల్గొన్న వారందరిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి చట్టరీత్యా చర్య తీసుకొని ప్రజలు కోరుచున్నారు. గతంలో ఒంటెల సుమ, సత్యనారాయణ రెడ్డి, వారి అనుచరులు భారీ పేలుళ్ల కు పాల్పడగా, వావిలాలపల్లిలో ఆ ప్రాంతాన్ని పరిశీలించి నా పోలీసులు, రెవెన్యూ, మునిసిపల్, ఆటవిశాఖ, అధికారులు,అనేక మంది తో పాటు వారి సాక్ష్యాన్ని రికార్డు చేయడం జరిగింది. ఆ కక్షలో భాగంగా వారి ఇంటిపై దాడి జరిగింది ప్రజలు తెలిపారు.

# ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక బృందాలు

- పి.సి.పిఎన్డిటి యాక్ట్ ను పక్కగా అమలు చేయాలి
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 21
మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత అధికారులతో కలిసి ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ, పి.సి.పిఎన్డిటి యాక్ట్ పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ కోసం పక్కా ప్రణాళిక ప్రకారం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.
ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలను గుర్తించాలని సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, సర్వేయర్స్ తదితర సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు.
ప్రభుత్వ భూములు, చెరువులు కబ్జాలు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.
ఇందుకోసం మండల, డివిజనల్ స్థాయిలో బృందాలు ఏర్పడి ప్రతి (15) రోజులకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించాలన్నారు. అక్రమ నిర్మాణాలు, అక్రమ కబ్జాలను కట్టడి చేయాలన్నారు.
ఈ విషయమై కళాజాత బృందాలతో ప్రచారం నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు,
ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, మాట్లాడుతూ ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితుల ను పి.ఎం.పి ఆర్.ఎం.పివైద్యులద్వారావివరాలుసేకరించాలన్నారు, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.
పి.సి.పిఎన్డిటి యాక్ట్ ను పక్కగా అమలు చేయుటకు సంబంధిత వైద్య సిబ్బంది క్రమం తప్పకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ప్రైవేటు ఆసుపత్రుల లో సర్వే నిర్వహించాలని, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, పక్కాగా రిజిస్ట్రేషన్అయినఆస్పత్రులుమాత్రమేకార్యకలాపాలు నిర్వహించాలని, నిత్యం పోలీస్, రెవెన్యూ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రైవేటు నర్సింగ్ హోములు, స్కానింగ్ సెంటర్స్ పై గట్టి నిఘా పెట్టాలన్నారు. అక్రమ అబార్షన్లు గుర్తించి వారికి అవగాహన కల్పించాలన్నారు.
అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూములు చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక బృందాలు వెంటనేచర్యలుప్రారంభించాలని,అక్రమ నిర్మాణాలు, భూకబ్జాలు కాకుండా ముందస్తు గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు.
ఈ సమీక్ష సమావేశంలో మహబూబాబాద్, తొర్రూర్, ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, ఈ ఈ ఇరిగేషన్, సమ్మిరెడ్డి, డిపిఓ హరిప్రసాద్, ఎలక్ట్రిసిటీ ఎస్సీఈ నరేష్, ఏడి ల్యాండ్ సర్వే నరసింహమూర్తి, రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ లో మంత్రి సీతక్కచే పలు ప్రారంభోత్సవాలు





ఖానాపూర్ నియోజకవర్గం, (జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 21
ఉమ్మడిఆదిలాబాద్జిల్లాలోనిఖానాపూర్నియోజకవర్గానికిమంత్రి సీతక్క పలు అభివృద్ధి ప్రారంభోత్సవాలకు హాజరయ్యారు. శనివారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వయంలో తెలంగాణా రాష్ట్ర మంత్రి సీతక్క ఖానాపూర్ నియోజకవర్గంలో పాల్గొన్నారు. నియోజకవర్గం లోని ఉట్నూర్ పట్టణానికి చెందిన కాంగ్రెష్ సీనియర్ నాయకులు సివిల్ కాంట్రాక్టర్ అన్సారి అల్లీ నిర్మించిన కె బి కాంప్లెక్స్ లోని వికాసంపాఠశాలయందు అదనపు గదుల భవనము ప్రారంభోత్సవానికి మంత్రి సీతక్క విచ్చేశారు. ఉట్నూర్ మండలంలోని 13 గ్రామాలకు గాను పది బైక్ అంబులెన్స్ లు స్థానిక ఎమ్మెల్యే తో పాటు మంత్రి సీతక్క ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర మంత్రి సీతక్క ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బోజ్జు పటేల్ ను, స్థానిక ఉట్నూర్ కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాలకు సమ న్యాయం చేస్తున్నారని అన్నారు. విద్యను మరింత బలోపేతం చేయటంలో తెలంగాణా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గురించి వివరించగా ఆదిలాబాద్, ఖమ్మం, ములుగు, నాగర్ కర్నూల్ నియోజకవర్గలనుగుర్తించివాటికికూడాఅందజేయడం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. ఇలాంటి వికలాంగుల కొరకు ప్రభుత్వం ప్రత్యేకమైన నిధులు కేటాయించేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ కుశబు గుప్తా, పోలీసులు,కాంగ్రెష్ నాయకులు, అధికారులు, విద్యార్థులు,ప్రధానఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో స్వాతంత్ర సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుక



చౌటుప్పల్ జనసముద్రం న్యూస్ సెప్టెంబరు 21 భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈరోజు క్విట్ ఇండియా పోరాటం,తెలంగాణ తొలి దశ ఉద్యమంలోనే తెలంగాణ కాంక్షతో తెలంగాణ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించిన స్వాతంత్ర సమరయోధులు, మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అని గోవర్ధన్ రెడ్డి అన్నారు. బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా చౌటుప్పల పట్టణ కేంద్రం చిన్న కొండూరు చౌరస్తా దగ్గర గల ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలతో నివాళు లర్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్, ఉడుగు యాదయ్య గౌడ్, దాసోజు బిక్షమాచారి, కైరంకొండ అశోక్, ఉడుకు వెంకటేశం గౌడ్, కాసుల వెంకటేశం, ఉబ్బ బిక్షపతి, వనం ధనుంజయ, ఉప్పు ఆంజనేయులు, ఉష్కా గుల శ్రీశైలం, బాతరాజు సంజీవ, ఉడుగు శ్రీశైలం, దబ్బటి శేఖర్, నల్ల శివప్రసాద్ ,దిండు భాస్కర్, పబ్బు వంశీ, ఉష్కావుల నాగరాజు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ అడుగుజాడల్లో నడుద్దాం

జనసముద్రం న్యూస్, సెప్టెంబరు 21

బడుగు, బలహీన వర్గాల ఉద్యమ నేత డాక్టర్ కొండా లక్ష్మణ్ బాపూజీ అడుగుజాడల్లో నడుద్దామని బిసి, పద్మశాలి సంఘాల నాయకులు కోరారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం జన్నారం పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి వారు పూలమాలలు వేసే నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిసి, పద్మశాలి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# జన్నారంలో బంద్ విజయవంతం



జన్నారం మండల విలేఖరి,
జనసముద్రం న్యూస్, సెప్టెంబరు 21

జన్నారం పట్టణంలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. జైనూరులో ఆదివాసి మహిళపై జరిగిన హత్యాచారయత్నానికి నిరసనగా ఆదివాసి సంఘాల నాయకులు శనివారం రాష్ట్ర బంద్ నిర్వహించారు. అందులో భాగంగా ఉదయం జన్నారం పట్టణంలోని వర్తక, వ్యాపార దుకాణాలను ఆదివాసి సంఘాల నాయకులు మూసి వేయించారు. అనంతరం తాసిల్దార్, ఎస్ఐలకు వారు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు వ్యక్తి మృతి

సెప్టెంబర్ 21
(జనశముద్రంన్యూస్ చింతపల్లి)



పిడుగుపాటుకు వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం చింతపల్లి మండల పరిధిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండల పరిధి లోని వింజమూరు గ్రామానికి చెందిన యాచారం జంగయ్య (42) వ్యవసాయ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.తన వ్యవసాయ పొలంలో పనులు చేస్తుండగా వర్షం పడుతుందని చెట్టు కింద నిల్చున్నాడు. అంతలోనే ఉరుములు, మెరుపులతో భారీ శబ్దం చేస్తూ పిడుగు పడడంతో ఉక్కిరిబిక్కిరయ్యాడు.స్థానికులు గమనించి మాల్ ఓ ప్రవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు... మృతునికి భార్య, ఇద్దరు అమ్మాయిలు, ఒక కుమారుడు వుండడంతో ఆ ఇంట్లో పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ట్రాక్టర్ ట్రాలీలను దొంగిలించిన వ్యక్తులు అరెస్టు



జనసముద్రం సెప్టెంబర్ 21: డిండి : ట్రాక్టర్ ట్రాలీలను దొంగతనం చేసి,అమ్ముటకు ప్రయత్నిస్తున్న మాధవరం సంపత్ రావు,బొలగం శ్రీను,కడారి బాబు లపై కేసు నమోదు చేసి,రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.పోలీసులు తెలిపి వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా డిండి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన అదుర్ల సందీప్ సెప్టెంబర్ 4 న వారి వ్యవసాయ పొలంలో ఉంచిన ట్రాక్టర్ ట్రాలీ గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారని సెప్టెంబర్ 9న డిండి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.ఎస్ఐ రాజు దొంగతనం కేసు నమోదు చేసి, అనుమానాస్పదంగా ఉన్న కామేపల్లికి గ్రామానికి చెందిన మాధవరం సంపత్ రావు ను విచారణ చేపట్టగా గట్టుతుమ్మెనుకు చెందిన బొలగం శ్రీను,అచ్చంపేటకు చెందిన కడారి బాబు సహాయంతో కామేపల్లి లో 1 ట్రాక్టర్ ట్రాలీని మరియు నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి లో మరొక ట్రాక్టర్ ట్రాలీ ని 2 ట్రాక్టర్ల ట్రాలీలను దొంగిలించామని తెలిపారు.శనివారం ట్రాక్టర్ ట్రాలీ అచ్చంపేట నుండి దేవరకొండకు అమ్ముటకు తీసుకు వెళ్తున్నారని సమాచారం తెలవడంతో డిండి సరిహద్దుల్లో పట్టుకోవడం జరిగిందని ఎస్సై రాజు తెలిపారు, ట్రాక్టర్ ట్రాలీ దొంగిలించిన వారిని పట్టుకొని విచారణ చేపట్టగా దేవరకొండలో మార్కెట్ యార్డులో మరొ ట్రాక్టర్ ట్రాలీ కూడా ఉందని చెప్పినట్లు తెలిపారు.ట్రాక్టర్ ట్రాలీలను,ఇంజన్లను డిండి పోలీస్ స్టేషన్ కు తరలించి ముగ్గురిపై కేసు నమోదు చేసి,రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హుస్సేన్,రవి,కాశయ్య, శ్రీనివాసులు,సైదమ్మ పాల్గొన్నారు.

# స్నేహితునికి తోటిమిత్రులు ఆర్థిక సాయం

చౌటుప్పల్ జనసముద్రం న్యూస్ సెప్టెంబరు 21 చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001 - 2002 బ్యాచ్ కు చెందిన లాంగర్ శంకర్ వాళ్ళ నాన్న లాంగర్ బాబు ఆరోగ్య సమస్య తో చనిపోయాడు. బాబు దశ దిన కర్మ కార్యక్రమానికి బ్యాచ్ కు చెందిన స్నేహితులంతా కలిసి 12500 రూపాయలు ఆర్థిక సాయంగా శనివారం శంకర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వరగంటి మహేందర్ గౌడ్, బొమ్మిరెడ్డి జీవన్ రెడ్డి, బొంగు లింగస్వామి గౌడ్, బత్తుల రాజు, కొప్పు శంతోష్, ఎండి ఏజస్ తదితరులు పాల్గొన్నారు.



# పేద అనాధ కుటుంబానికి అండగా డిప్యూటీ ఎమ్మార్వో సూరేపల్లి అందిప్

మునగాల ప్రతినిధి సెప్టెంబర్ 21
(జనసముద్రం న్యూస్)

గణపవరం చెందిన పేద అనాధ విద్యార్థి పగిళ్ల మహేశ్వరి బుధవారం మరణించగా ఆ కుటుంబానికి అండగానిలిచినగణపవరం గ్రామానికి చెందిన సంగారెడ్డి జిల్లా చౌటుకూరు మండల డిప్యూటీ ఎమ్మార్వో సూరేపల్లి అందీప్ వివిధ పత్రికలలో వచ్చిన తల్లిదండ్రులు లేని పేద విద్యార్థి పగిళ్ల మహేశ్వరి మరణించిన కథనాలకు స్పందించి పెద్ద మనసుతో మానవతా దృక్పథంతో ఆమె తమ్ముడు పగిళ్ల సాయి భార్గవ్ వాళ్ల నాయనమ్మ కు అండగా శనివారం నాడు పదివేల రూపాయలు సహాయం చేసినందుకు అలాగే మునగాల గ్రామానికి చెందిన మోదుగు నాగిరెడ్డి ఆ కుటుంబానికి 25 కేజీల బియ్యం పంపిణీ చేశారనీ బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు.... అలాగే యువత పెద్ద ఎత్తున సహాయం చేస్తున్నారని ఆయన తెలిపారు మానవతా దృక్పథంతో పెద్ద ఎత్తున ఆ కుటుంబానికి అండగా దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు .. ఈ సందర్భంగా ఆ పేద కుటుంబానికి ఇంతటి సహాయం అందుతుందంటే ముఖ్యంగా పత్రికా విలేకరులకు ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి విషయంలో వారి సహకారం మరువలేదని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... రేపు పగిళ్ల మహేశ్వరి ఐదో రోజు సందర్భంగా ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజ్ వాణి శ్రీకాంత్ రాజ్ సహకారంతో ఆయన చేతుల మీదగా ఆ కుటుంబానికి భారీ సాయం అందిస్తామని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ బీసీ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెవిరాల సీతారామయ్య పత్రిక విలేకరులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు

# మౌంటెన్సరిఇంగ్లీష్ మీడియం విద్యార్థులతో రెడ్ కలర్స్ డే వివిధ రకాల ప్రదర్శన...

జనసముద్రం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21 : యాదాద్రి భువనగిరి జిల్లా మాంటేశ్వరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రెడ్ కలర్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఎర్ర రంగు పోలిన వివిధ రకాల క్రాఫ్స్ తయారు చేసుకుని పాఠశాలలో ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పీవీ సునంద ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



# ఎర్ర చెరువు అలుగు పై మరమ్మతులు పనులు చేయుస్తున్న....
# మాజీ జడ్పిటిసి సభ్యులు కొల ఉపేందర్ రావు..



మునగాల సెప్టెంబర్ 21 జనసముద్రం న్యూస్ ప్రతినిధి: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వెంకట్రామపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎర్ర చెరువు పై అలుగు తెగడంతో సమాచారం తెలుసుకున్న మాజీ జడ్పిటిసి సభ్యులు కొల ఉపేందర్ రావు రైతులతో కలిసి మరమ్మతు పనులు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన ఆకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఒక ఎకరానికి 50 వెయ్యిల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా వర్షాల కారణంగా ఇళ్లు కూలీ పోయిన వారికి,పశు సంపద నష్టపోయిన ప్రాంతలను పరిశీలించి అందుకోవాలని కొరారు.ఈ కార్యక్రమంలో అందే సాంబయ్య,వీరయ్య, సైదులు,కత్తి శీను,దేశగాని పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులో తాకట్టు పెట్టడానికి తీసుకొచ్చిన బంగారం మాయం

చొప్పదండి(జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 21:

శనివారం రోజున భూపాలపట్నంకు చెందిన పులి రాధా, భర్త పేరు మల్లేష్, అనే వ్యక్తి 6తులాల బంగారాన్ని తీసుకొని బ్యాంకులో తాకట్టు పెట్టడానికి చొప్పదండి యూనియన్ బ్యాంకునకు మధ్యాహ్నం సమయంలో జిరాక్స్ గురించి బయటకు వెల్లి వెంటనే తిరిగి మళ్లీ బ్యాంకుకి వెళ్లి చూడగా తన ప్లాస్టిక్ కవర్లో ఉన్న ఆరు తులాల బంగారం (రెండు తులాల మువ్వల హారం మిగితావి 5 చైన్లు) మొత్తం ఆరు తులాల బంగారం ఎవరో గుర్తు తెలియని వ్యక్తి దొంగలించినారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram